
సూర్య
www.suryaa.com
చిత్తూరు తిరుపతి
సోమవారం 10 నవంబర్ 2025
పేజీలు 11


సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

## జోరుగా నకిలీ రిజిస్ట్రేషన్లు

దోచుకో.. దాచుకో.. పంచుకో.. అన్న చందంగా రిజిస్ట్రార్లు,

2లో..






# సబ్ రిజిస్ట్రార్లా.. మజాకా!..

//తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్//

తిరుపతి జిల్లాలో అక్రమ రిజిస్ట్రేషన్లకు కేరాఫ్ అడ్రస్‌గా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు వ్యాపారాలు సాగిస్తున్నారు. రిజిస్ట్రార్ కనుసన్నల్లో నకిలీ రిజిస్ట్రేషన్లు జోరుగా సాగుతున్నాయి. స్టాంపు రైటర్లు చెప్పిన విధంగా సబ్ రిజిస్టర్ కార్యాలయాల సిబ్బంది ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములు సైతం రిజిస్ట్రేషన్లు చేస్తున్నారు. స్టాంపు రైటర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. వారు చెప్పిందేవేదం.. రూ.కోట్లు చేసే భూములకు లక్షల్లో మామూళ్లు తీసుకొని నకిలీ భూములు సైతం రిజిస్ట్రేషన్లు దర్జాగా చేసేస్తున్నారు.

- స్టాంపు రైటర్లు
- స్టాంపు రైటర్లు సాక్షిగా.. రిజిస్ట్రార్ల నిలువు దోపిడీ
- ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములు సైతం రిజిస్ట్రేషన్లు
- ప్రతి సబ్ - రిజిస్టర్ కార్యాలయాల్లో స్టాంపు రైటర్లదే హవా...
- ఏసీబీ రైడింగ్ చేస్తున్నా పట్టించుకోని సబ్ రిజిస్టర్ కార్యాలయాల సిబ్బంది
- ఇలాంటి ఏసీబి దాడులు ఎప్పుడు చూస్తూనే ఉంటాం ఇదేమి మాకు కొత్త కాదు అంటున్న సబ్ రిజిస్టార్లు...
- ఈ మధ్యకాలంలో రేణిగుంట సబ్ రిజిస్టర్ కార్యాలయంపై ఏసీబి దాడులు



## నేడు కలెక్టరేట్‌లో పీజీఆర్ఎస్

- జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:**

తిరుపతి మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి

మిగతా 2లో..





## ఏనుగుల వలన ఎలాంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా చూడాలి

5లో..



- హనుమాన్ ప్రాజెక్టును పటిష్ట పరచాలి
- లైన్ డిపార్ట్మెంట్లో సక్రమంగా పనిచేయాలి
- రాష్ట్ర ఉపముఖ్యమంత్రి అటవీశాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్

ఏనుగుల వలన ఎలాంటి ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరగకుండా చూడాలి అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఆదివారం పలమనేరు మండలంలోని ముసలిమడుగు కుంకి ఏనుగుల శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు.



## తిరుమలలో వైభవంగా కార్తీక వనభోజనం

## సుప్రభాత సేవలో ముకేష్ అంబానీ



**తిరుమల, మేజర్ న్యూస్**

తిరుమల శ్రీవారిని రిలయన్స్ అధినేత ముకేష్ అంబానీ దర్శించుకున్నారు. ఆదివారం వేకువజామున స్వామి వారి మేల్కొలుపు సేవ సుప్రభాత సేవలలో దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేద పండితులు వేద ఆశీర్వాదం అందించగా, ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి స్వామి వారి తీర్ధ ప్రసాదాలు అందజేశారు.

# ఘనంగా చెవిరెడ్డి పుట్టినరోజు వేడుకలు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** చంద్రగిరి నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు వైఎస్ఆర్ విద్యార్థి విభాగం ఎస్వీ యూనివర్సిటీ అధ్యక్షులు మన్నం ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎస్వీ యూనివర్సిటీ వద్ద జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైయస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి హాజరై ఎస్వియూ ప్రధాన ద్వారం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి భారీ కేక్ ని కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి రాజకీయ ప్రస్థానం ప్రారంభ దశ నుంచి వైఎస్ఆర్ కుటుంబానికి అత్యంత సన్నిహితంగా ఉంటూ ప్రజలకు అహర్నిషలు సేవలందిస్తున్నారని గుర్తు చేశారు. నిరుపేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతకు ఆయన తన సొంత నిధులతో ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టారన్నారు. శ్రీవారి ఆశీస్సులతో నిండు నూరేళ్లు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబుల్ రెడ్డి, చంగల్ రెడ్డి, రఫీ, శివ, ముని, నరేష్, మహేష్, సతీష్ రెడ్డి, మనోజ్, సుధీర్, దిలీప్, రాజా, నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ జయంతి వేడుకలు



**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానం ఆస్థాన విద్వాం సులు గాన గంధర్వుడు ఎన్నో అన్నమయ్య కీర్తనలు స్వరకల్పన చేసిన శ్రీ గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ 77వ జయంతి సందర్భంగా ఆయన చేత ప్రారంభించబడిన అన్నమయ్య అన్నశాల అధినేత శివ సుబ్రహ్మణ్యం వారి సిబ్బంది యాత్రికులకు భక్తులకు అన్నదానం చేశారు.... అన్నమయ్య అన్నశాల అధినేత శివ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మా గురువు పుట్టినరోజు సందర్భంగా దాదాపు 500 మందికి అన్నదానం చేయడం జరిగినది మా గురువుగరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ అన్నమయ్య కీర్తనలు 1200 పైచిలుకు కీర్తనలు స్వరపరిచారు .ఆ కలియుగ వెంకటేశ్వర స్వామికి సమర్పించారు . తిరుమల తిరుపతి అన్నమాచార్య ప్రాజెక్టు లో అన్నమయ్య పాటలు పాడి ఎంతోమంది శిష్యులను తయారు చేసి వారి దగ్గర మంచి మంచి కీర్తనలు పాడించారు. నిత్యం అన్నమయ్య సంకీర్తనలే ఆయన ప్రాణం చివరి శ్వాస వరకు కూడా అన్నమయ్య కీర్తనలు పాడుతూ భక్తులకు విను విందు చేశారు. ఈరోజు ఆయన జన్మదిన సందర్భంగా ఆయన శిష్యులుగా మేము అన్నదానం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు .ప్రతి సంవత్సరం ఆయన జయంతి మరియు వర్ధంతి ఘనంగా చేస్తాం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కిరణ్ ,రాంప్రసాద్, భరత్ ,మాతా బుక్ స్టాల్ సర్వేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మూలస్థానేశ్వర స్వామి ఆలయ చైర్మన్ గా "అరికట్ల"



**గూడూరు, మేజర్ న్యూస్** పట్టణంలోని ప్రధాన శివాలయం మూలస్థానేశ్వర స్వామి ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ గా అరికట్ల బాలకృష్ణమ నాయుడుని ఎంపిక చేశారు. గూడూరు అర్బన్ మండల భారతీయ జనతా పార్టీ మాజీ అధ్యక్షులుగా జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులుగా పార్టీకి సేవలు అందిస్తున్న సీనియర్ నాయకుడు అరికట్ల బాలకృష్ణ మనాయుడు. కూటమి ప్రభుత్వంలో భాగంగా బిజెపికి చెందిన ఆయనకు మూలస్థానేశ్వర స్వామి దేవాలయం ధర్మకర్తల మండలి చైర్మన్ గా ఎంపిక చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో బాలకృష్ణమ నాయుడుకి పార్టీ నాయకులు, అభిమానులు, కూటమి నాయకులు అభినందనలు తెలియచేస్తున్నారు.

## నియోజకవర్గ వడ్డెర సంఘం నియామకం



**రేణిగుంట, మేజర్ న్యూస్:**రాష్ట్ర వడ్డెర సంఘం శ్రీకాళహస్తి నియోజకవర్గం కమిటీ సభ్యులు నియామకం చేపట్టిన రాష్ట్ర వడ్డెర అధ్యక్షులు దేవుళ్ళ మురళి మరియు తిరుపతి జిల్లా అధ్యక్షులు దేవెళ్ల రమణ. ఆయన ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం వడ్డెర సంఘం అధ్యక్షులు చంద్రగిరి చంగలరాయిలు ప్రధాన కార్యదర్శి తమ్మిశెట్టి రవీంద్ర మరియు ఉపాధ్యక్షులు చల్ల గంగరాజుగా నియమితులైన అనంతరం వీరికి నియామక పత్రాలు అందించి పూలమాలలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు.

## కపిలేశ్వరాలయంలో శాస్త్రోక్తంగా లక్షబిల్వార్చన

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :** తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో ఆదివారం లక్ష బిల్వార్చన సేవ శాస్త్రోక్తంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.ఇందులో భాగంగా ఉదయం 3 గంటలకు సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి అభిషేకం, అలంకారం, అర్చన నిర్వహించారు. ఉదయం 7 నుంచి 12 గంటల వరకు లక్ష బిల్వార్చన సేవ జరిగింది. ఇందులో లక్ష బిల్వ పత్రాలతో స్వామివారిని అర్చించారు సాయంత్రం శ్రీ చంద్రశేఖర స్వామివారి ఉత్సవమూర్తులు పురవీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో నాగరత్న, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అమాస రాజశేఖర్ రెడ్డిని సన్మానించిన జిల్లా సహకార సంఘ అధ్యక్షులు



**కార్వేటి నగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరం మండలం సహకార సంఘ అధ్యక్షులు మాదిరాజు జనార్ధన్ రాజు నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టడంతో అనంతరం జిల్లా సహకార సంఘ అధ్యక్షులు అమాస రాజశేఖర్ రెడ్డిని జనార్ధన్ రాజు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు జనార్ధన్ రాజు మాట్లాడుతూ కార్వేటి నగరంలో ఉన్న సహకార సంఘం రైతులకు ఎక్కువ రుణాలు ఇచ్చి ఆదుకోవాలని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న రుణాలను ప్రతి ఒక్కరికి అందే విధంగా చర్యలు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అతని తనయుడు మాదిరాజు మురళీకృష్ణ పాల్గొన్నారు.

# నేడు కలెక్టరేట్‌లో పీజీఆర్ఎస్

మొదటిపేజీ తరువాయి

1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు నేడు తిరుపతి కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఆకస్మికంగా హాస్టళ్లను తనిఖీ చేసిన ఎమ్మెల్యే



**పలమనేరు, మేజర్ న్యూస్:** పలమనేరు పట్టణంలోని రెండు రాష్ట్రాలను ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పట్టణంలోని గుడియాత్తం రోడ్డులో గల ఎస్సీ బాలుర హాస్టళ్ళను స్థానిక టిడిపి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్లో అందుతున్న మెనూ వివరాల ను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా అక్కడ అందుతున్న సౌకర్యాలపై ఆరా తీయడమే గాక పరిసరాలను పరిశీలించారు. ఈ మధ్య కురిసిన వర్షాలకు హాస్టల్ ఆవరణలో ఏదేని ఇబ్బందులు తలెత్తయా అని విద్యార్థులను అడిగారు. అదేవిధంగా దోమల బెడదతో పాటు చలి తీవ్రతకు చేపట్టిన చర్యలపై హాస్టల్ వారెడన్ ను ప్రశ్నించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులకు ఆయన దుప్పట్లను అందజేశారు. ఇలా ఉండగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కార్యక్రమానికి విష్ చేసిన చిత్తూరు మరియు పూతలపట్టు ఎమ్మెల్యేలు గురజాల జగన్మోహన్ మరియు మురళీమోహన్ లు స్థానిక ఎమ్మెల్యే హాస్టల్ తనిఖీలో ఉన్న విషయం తెలుసుకొని అక్కడికి చేరుకున్నారు. అనంతరం వారు అక్కడి నుంచి డిప్యూటీ సీఎం కార్యక్రమానికి తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో పలమనేరు సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్ వి బాలాజీ, పలమనేరు మార్కెట్ కమిటీ చైర్మన్ రాజన్న, కూటమి నాయకులు ఖాజా, బి.ఆర్.సి కుమార్, నాగరాజు రెడ్డి, పసుపులేటి దిలీప్ కుమార్, నాగరాజు తదితరులున్నారు.

# శ్రీ మార్తాండ వజ్ర భైరవ హోమము



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** రామచంద్రపురం మండలం చెరువు కట్ట సమీపంలోని వెలసియున్న శ్రీ శక్తి పీఠం నందు ఆదివారం శ్రీ కాలభైరవ నవరాత్రుల ఉత్సవాలు, కుర్తాళం సిద్దేశ్వరీ పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ సిద్ధేశ్వరానందభారతీ మహాస్వామి దివ్య సమక్షంలో మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాదీశ్వరి మాతాజీ శ్రీ శ్రీ శ్రీ రమ్యానంద భారతీ స్వామి వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవముగా జరుగుతున్నాయి. శ్రీ కాలభైరవ స్వామికి పంచామృత అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం శత సహస్ర మాషచక్ర (లక్ష మినప గారెలతో) నిర్వహిస్తున్న హెూమలలో భాగముగా ఐదవ రోజు 11,116 మాషచక్ర ములతో అనారోగ్య నిర్మూలన, ఆరోగ్య సిద్ధిని శరీరమునకు బలము, దృఢత్వము కలిగించే శ్రీ మార్తాండ వజ్ర భైరవ హెూమములి నిర్వహించారు. ఈ కార్యక్రమనికి దేశ విదేశాల నుండి విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని గురువుల, దేవతల అనుగ్రహమును పొందారు. అందరికీ అన్న ప్రసాద వితరణ చేయడము జరిపించారు ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు అర్చకులు భక్తులు కార్యనిర్వాహకులు పాల్గొన్నారు.




## పద్మశాలీలు అన్ని రంగాలలో రాణించాలి

### - పద్మశాలి ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** పద్మశాలీలు ఉద్యోగ, రాజకీయ, వ్యాపార రంగాలలో రాణించాలని పద్మశాలి ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు తెలిపారు. ఆదివారం చిత్తూరు నగరంలో ఓ అతిథి భవనంలో చిత్తూరు జిల్లా పద్మశాలి ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీరామ నాగేశ్వరరావు, రాష్ట్ర కోశాధికారి తాడూరు చంద్రశేఖర్ తిరుపతి జిల్లా కార్యదర్శి గండికోట వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా చిత్తూరు జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. జిల్లా అధ్యక్షులుగా గుర్రం తులసీరామ్, గౌరవ అధ్యక్షులుగా నారాయణ పద్మనాభం, ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీరాములు, ట్రెజరర్ డాక్టర్ కాసుల మురళీమోహన్ ను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ పద్మశాలి ఉద్యోగులు ఐక్యంగా ఉండాలని, అప్పుడే సంఘం అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. పద్మశాలీలకు దేవాదాయ శాఖలో పాలకమండల సభ్యులుగా అవకాశం కల్పించిన కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు.

# ఐక్యతతోనే అభివృద్ధి సాధ్యం..

**– కమ్మవారి వనభోజన మహోత్సవంలో చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్ :** ఐక్యతతోనే అభివృద్ధి సాధ్యమని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ తెలి పారు. చిత్తూరు నగర శివారులోని తెల ్లగుండ్లపల్లెలో ఉన్న మామిడి రిసార్ట్స్‌లో కమ్మవారి అభ్యుదయ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన కమ్మవారి కార్తిక వనభోజన మహోత్సవం కార్యక్ర మంలో ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ పాల్గొన్నారు. ఈ క్రమంలో సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఇతర ప్రముఖుల తో కలిసి 2026 కమ్మ వారి అభ్యుదయ సేవా సంఘం క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. పలు కార్యక్రమాల్లో పాల్గొని, ఉత్తమ ప్రతిభ చాటిన



కమ్మ సామాజిక వర్గం విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తాను పుట్టిన గ్రామాన్ని, తన కులాన్ని విస్మరించరాదని సూచించారు. ఎన్ని వైషమ్యాలు ఎదురైనా బేషజానికి పోకుండా పెద్దల సమక్షంలో పరిష్కరించుకొని తమ కుల గౌరవాన్ని కాపాడుకోవాలని సూచించారు. కమ్మవారి అభ్యుదయ సేవా సంఘం అభివృద్ధికి తన వంతు సహాయ, సహకారాలను అందజేస్తానని ఆ సందర్భంగా ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం కమ్మవారి అభ్యుదయ సేవా సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే తల్లిదండ్రులు, గురుజాల జగన్మోహన్ ( జిజేయం ) చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్లు రజని, గురజాల చెన్నకేశవుల నాయుడులను దుస్సాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కమ్మవారి అభ్యుదయ సేవా సంఘం ప్రతినిధులు ధనంజయనాయుడు, కేశవులునాయుడు, శివశంకర్ నాయుడు, కాంద్ర రమేష్ నాయుడు, భీమినేని చిట్టిబాబునాయుడు, యువరాజునాయుడు శేషాద్రినాయుడు, పెద్ద ఎత్తున కమ్మ సామాజిక వర్గం పాల్గొన్నారు.



## వైభవంగా అయ్యప్ప స్వామి పూజ మహోత్సవం

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేట పట్టణ సమీపంలోని కె.ఎం.ఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో ఆదివారం సాయంత్రం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయుడుపేట పట్టణ అధ్యక్షులు కలికిమాధవరెడ్డి, సునీత దంపతులు అయ్యప్ప స్వామి పూజ మహొత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన స్వామివారికి పూజలు చేశారు. వేద పండితులు స్వామివారికి పూజలు చేసి కలికి మాధవరెడ్డి సునీత దంపతులను ఆశీర్వదించారు. అనంతరం తీర్థప్రసాదాలను కలికి మాధవరెడ్డి దంపతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కలికి సుదీప్ రెడ్డి, కలికి వైష్ణవి, నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, టిఎంఆర్ విద్యాసంస్థల అధినేత తంబిరెడ్డి మనోహర్ రెడ్డి, నవోదయ హైస్కూల్ కరస్పాండెంట్ పద్మనాభరెడ్డి, విశ్వ భారతీయ హై స్కూల్ కరస్పాండెంట్ గోపాల్ నాయుడు, వాకాటి హర్షవర్ధన్ రెడ్డి, చిలక యుగంధర్, గీతా నంద రెడ్డి, కొప్పాలసుబ్రహ్మణ్యం, పరుశురామ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

**తడ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పూడి వద్ద జాతీయ రహదారిపై ఓ గుర్తు తెలియని వ్యక్తిని గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందినట్లు తడ పోలీసులకు స్థానికులు సమాచారం ఇవ్వగా వెంటనే స్పందించిన తడ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సూళ్లూరుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కె కొండపనాయుడు తెలిపారు.



## రమ్యశ్రీకి యువ పరిశోధక అవార్డు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్** హార్టికల్చరల్ బయోటెక్నాలజీలో డాక్టోరల్ థీసిస్ రీసెర్చ్ కు డాక్టర్ ఎం.రమ్యశ్రీకి ఇండియన్ అకాడమీ ఆఫ్ హార్టికల్చరల్ సైన్సెస్ వారు ఆమెకు యువ పరిశోధక అవార్డును అందజేసి ఘనంగా సత్కరించారు. ఆమె హార్టికల్చరల్ బయోటెక్నాలజీలో చేసిన గణనీయమైన కృషికి గాను ఐఏహెచ్ఎస్ డాక్టర్ బి.ఆర్. బార్వాలే యంగ్ రీసెర్చర్ అవార్డును అందజేశారు. ఎస్వియూ మాజీ పరీక్షల నియంత్రణ అధికారి, ఇంజనీరింగ్ విభాగంలో డిప్యూటీ రిజిస్ట్రార్ పనిచేస్తున్న మూడే దామ్లు నాయక్, సుభద్ర కుమారి కుమార్తె డాక్టర్ మూడే రమ్యశ్రీ ఆమె డాక్టర్ వై.ఎస్.ఆర్.హార్టికల్చరల్ యూనివర్సిటీ నుంచి రమ్యశ్రీ హార్టికల్చర్‌లో బి.ఎస్.సి (ఆనర్స్), కర్ణాటక బాగల్‌కోట్‌లోని హార్టికల్చరల్ సైన్సెస్ యూనివర్సిటీ నుంచి ఎంఎస్సి (ఫ్రూట్ సైన్స్), న్యూఢిల్లీలోని ఐసిఎఆర్–ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ నుంచి పిహెచ్డి డిగ్రీ పట్టా పొందారు. ఈ సందర్భంగా వర్సిటీలోని ఉన్నతాధికారులు, పలువురు ఆచార్యులు, పరిశోధకులు, అభిమానులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు, మిత్రులు అభినందనలు తెలిపారు.

## వైద్య కాలేజీల ప్రైవేటీకరణకు నిరసనగా

# కోటి సంతకాల సేకరణ

**చిట్టమూరు మేజర్ న్యూస్** మండలంలోని మొలకలపూడిలో వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు గొట్టికాటి రవీంద్రారెడ్డి సారథ్యంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు సన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ, వైఎస్ఆర్సీపీ గూడూరు నియోజకవర్గ సమన్వయకర్త మేరుగ మురళి ముఖ్య అతిథిగా పాల్గొన్న కార్యక్రమంలో వైద్య కాలేజీ ప్రైవేటీకరణను నిరసిస్తూ కోటి సంతకాల సేకరణను ఆదివారం చేపట్టారు. ఈ సందర్భంగా మేరుగ మురళీధర్ మాట్లాడుతూ వైయస్ఆర్సీపీ హయాంలో ప్రజా ప్రయోజనార్థం తీసుకువచ్చిన 17 మెడికల్ కాలేజీలు నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందించాలని ఆశయంతో జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించడమే కాకుండా 5 కాలేజీలు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకు వచ్చారన్నారు. అయితే కూటమి ప్రభుత్వ పాలనలో మిగతా మెడికల్ కాలేజీలు నిర్మాణం పూర్తి చేయకుండా వాటిని ప్రైవేటీకరణ చేయాలని తీసుకున్న నిర్ణయాన్ని వైఎస్సార్సీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. ఈ మేరకు





రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాల ప్రజా ఉద్యమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శి కామిరెడ్డి కస్తూరి రెడ్డి,సీనియర్ నాయకులు మారంరెడ్డి కృష్ణమోహన్ రెడ్డి,స్థానిక జడ్పిటిసి చిప్పల వెంకటయ్య,మండల పరిషత్ ఉపాధ్యక్షులు బద్దిగ వెంకట రమణయ్య,నాయకులు అష్విన్ రెడ్డి,సుధీర్ రెడ్డి, ఎంపీటీసీలు,సర్పంచులు,ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కల్లూరు గంగమ్మకు నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కల్లూరు గురవయ్య తల్లి కల్లూరు గంగమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం కన్నుమూశారు. సమాచారం తెలుసుకున్న సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలవేటి సంజీవయ్య కూచివాడ గ్రామంలోని వారి నివాసానికి చేరుకొని కల్లూరు గంగమ్మ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కల్లూరు గురవయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి,వారికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. సంజీవయ్య వెంట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయుడుపేట మండల అధ్యక్షులు ఒట్టూరు కిషోర్ యాదవ్,వైసిపి నాయకులు చిట్టిబాబు, పలువురు నాయకులు ఉన్నారు.

# ప్రభుత్వానికి వ్యతిరేకంగా వైసిపి పోస్టర్ ఆవిష్కరణ

**– మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరం సరైనది కాదు – మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి**

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర వ్యాప్తంగా మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్సీపీ ప్రజా ఉద్యమం పోస్టర్‌ను మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం ప్రైవేట్ చేస్తున్నది. మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 12 వ తేదీ రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేస్తున్నాం. పేద విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేస్తూ విఘాతం కలిగించే విధంగా ఉన్న ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ పోరాటాన్ని ఉధృతం చేయాలని వైఎస్సార్సీపీ శ్రేణులకు మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కళాశాలలు సామాన్య ప్రజలకు, పేద విద్యార్థులకు ఆశాకిరణం వంటివి. వాటిని ప్రైవేటుపరం చేయడం అంటే పేదలకు వైద్య విద్యను, మెరుగైన వైద్య సేవలను దూరం చేయడమే. ఈ నిర్ణయం ప్రజా ఆరోగ్య వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుంది. అందుకే వైఎస్సార్సీపీ తరపున ఈ అప్రజాస్వామిక నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మెడికల్ కాలేజీని ప్రైవేటీకరించకుండా ప్రభుత్వ ఆధ్వర్యంలోనే కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నాం అని పేర్కొన్నారు. ఈ ప్రజా ఉద్యమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, పార్టీ శ్రేణులు, ప్రజా సంఘాలు, మేధావులు, విద్యార్థులు కలిసికట్టుగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు బ్రరి సుదర్శన్ రెడ్డి, కొత్తపాటి శ్రీనివాస్ రెడ్డి, కోవి చంద్రయ్య నాయుడు, తొట్టంబేడు మండల అధ్యక్షుడు కోగిలి సుబ్రహ్మణ్యం, ఉత్తరాజీ శరవణ కుమార్, రాష్ట్ర యువజన విభాగం జనరల్ సెక్రటరీ బుల్లెట్ జయశ్యామ్ రాయల్, రాష్ట్ర యువజన



విభాగం సెక్రటరీ కంట ఉదయ్ కుమార్, గోరా, నియోజకవర్గ మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ పటాన్ ఫరీద్, యువజన విభాగం అధ్యక్షులు శ్రీవారి సురేష్, పట్టణ యువజన విభాగం అధ్యక్షులు మునికృష్ణా రెడ్డి, పులి రామచంద్ర, లీలా, పెరుమాళ్ చౌదరి, ఆర్కార్డ్ శంకర్, గంగిరెడ్డి, మొద్దుమూడి రవి, బంగారు గారి దిలీప్, చుక్కల కిరణ్, నారాయణ, గంగాధరం, అస్లాం, గౌస్ భాష, బాలిశెట్టి శేఖర్, అప్పిని సుధాకర్, రవి, టైలర్ శ్రీను, పసల యుగంధర్, మనోహర్, జీవీకే రెడ్డి, మహాదేవ, ముని రాజ, రాము, తిరుపాలు, పోలిగున, జయప్రకాష్, నాధముని రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్‌లో 9ఫెర్టిలిటి 2వ వార్షికోత్సవం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్‌లోని 9ఫెర్టిలిటి సెంటర్ తమ 2వ వార్షికోత్సవాన్ని ఆదివారం నిర్వహించారు. ఐవిఎఫ్, ఐయుఐ వంటి చికిత్సల ద్వారా సంతానం పొందిన 28 మంది తల్లులు తమ పిల్లలతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారందరినీ హాస్పిటల్ తరఫున ఘనంగా సత్కరించి, తల్లితనం యొక్క ఆనందాన్ని పంచుకున్నారు. తల్లులలో పలువురు మాట్లాడుతూ, మేము ఎప్పటికీ తల్లులు కాలేమని అనుకున్నాం. కానీ 9 ఫెర్టిలిటి, ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ లోకి వచ్చిన తర్వాత డా. స్వప్న శ్రీనాథ్ ఇచ్చిన ధైర్యం, నమ్మకం మాకు తల్లితనం ప్రసాదించింది" అని భావోద్వేగంగా తెలిపారు.డా. స్వప్న శ్రీనాథ్ క్లినికల్ హెడ్- 9 ఫెర్టిలిటి, ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ మాట్లాడుతూ నా రోగులను సంతోషంగా తల్లిదండ్రులుగా చూడడం నాకు ఎంతో ఆనందాన్ని ఇస్తుంది. ఎన్నో క్లిష్టమైన కేసులను చూసినా, ప్రతి రోగిని ఆరోగ్యవంతమైన తల్లిగా, తండ్రిగా మార్చడం నా లక్ష్యం" అని అన్నారు.డా. హరి కుమార్ రెడ్డి రీజినల్ సిఇఓ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ క్లస్టర్స్, ఆస్టర్ డిఎం హెల్త్‌కేర్ మాట్లాడుతూ రోగుల సంతృప్తి, ఫలితాల నాణ్యతే మా ప్రధాన లక్ష్యం. డా.స్వప్న శ్రీనాథ్ నైపుణ్యం, అంకితభావం ప్రశంసనీయమైనవి. ఆమె కృషి వల్లే 9 ఫెర్టిలిటి అత్యుత్తమ ఫలితాలను అందిస్తోంది" అని అన్నారు. డా. శ్రీధర్ ముని , చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ - ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ మా హాస్పిటల్‌లో అత్యాధునిక ఫెర్టిలిటి యూనిట్‌తో పాటు అత్యుత్తమ వైద్య నిపుణుల బృందం పనిచేస్తోంది. రోగుల సంతృప్తి, విజయవంతమైన ఫలితాలే మా బలమని గర్వంగా చెప్పగలం. అధునాతన పరికరాలతో అన్ని రకాల ఫెర్టిలిటి సమస్యలను పరిష్కరించగల సదుపాయాలు మాకు ఉన్నాయి అని తెలిపారు.



# నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోండి

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో నేడు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం, 10.30 నుండి 11.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఫోన్ ద్వారా ఫిర్యాదులు చేసేవారు 0877-2227208కి కాల్ చేసి మాట్లాడవచ్చని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ ఎన్.మౌర్య తెలియజేశారు. అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపరచాలని కమిషనర్ తెలిపారు.





# సినిమా బృందంతో సెల్ఫీల సందడి

## తిరుపతి థిటర్స్‌లో "అప్ డే లీవ్" రిలీజ్

**తిరుపతి కల్చరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి గ్రూప్ థియేటర్స్ సముదాయంలో ఉన్న మినీ ప్రతాప్ థియేటర్ వద్ద స్థానికులతో సెల్ఫీలు తీసుకుంటూ సందడిగా కనిపించారు. తిరుపతి కళాకారులు చే నిర్మించిన కామెడీ చిత్రం ద ఆఫ్ డే లీవ్ చిత్ర బృందం మరియు తిరుపతి కళాకారులను ప్రోత్సహిస్తూ సినిమాలను పూర్తిస్థాయిలో తిరుపతిలో నిర్మించేందుకు సహాయ సహకారాలు అందిస్తున్న గ్రూప్ థియేటర్స్ అధినేత డాక్టర్ చదలవాడ కృష్ణమూర్తి అలాగే టిడిపి బీసీ సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు వేలూరు జగన్నాథం, వారాహి డెవలపర్స్ అధినేత బాలాజీ ల ప్రోత్సాహంతో నేడు తిరుపతి వాసులచే ఒక కొత్త సినిమా అప్ డే లీవ్ తీయడం అదే సినిమా నేడు ప్రతాప్ థియేటర్‌లో స్థానికులందరూ వీక్షించి అనంతరం ఆ సినిమాలో నటించిన నటీనటులతో అందరూ కలిసి గుంపులు గుంపులుగా సెల్ఫీ దిగడం కేరింతలతో సందడి చేశారు. ఈ సినిమాను వీక్షించేందుకు విచ్చేసిన స్థానికులు మిత్రులు బంధువులు స్నేహితులు సినిమాహాల్లో వారి అభిమానుల సన్నివేశాలరావడంతో కేరింతలు కొడుతూ ఉత్సాహంతో వాళ్ల అభిమానుల పాత్ర సన్నివేశం వచ్చినప్పుడు బావ మచ్చా మచ్చా అక్క అన్న సూపర్ అంటూ కేకలు వేస్తూ సినిమా థియేటర్లోనూ హాల్ ముందు సందడి చేశారు. బీసీ నాయకులు జగన్నాథం మాట్లాడుతూ శ్రీవారి పాదాల చెంత నేడు రిలీజ్ అయిన ద హాఫ్ డే లీవ్ సినిమాను పూర్తి స్థాయిలో తిరుపతి వాసులే నిర్మించడం అందులోనూ నటీనటులుగా నటించిన స్థానిక కళాకారులు మన స్థానికులే కనుక అందరూ తప్పకుండా సినిమా చూసి మన తిరుపతి కళాకారులను ఆదరించి ప్రోత్సహించండన్నారు. కథానాయకులు లోకేష్ అంగేరి, సినిమా బృందం వాళ్ల స్నేహితులతో బంధువులతో స్థానికులతో కలిసి గ్రూపులు గ్రూపులుగా సెల్ఫీలు తీసుకుంటూ సినిమా థియేటర్ వద్ద అభిమానుల మధ్య సందడి నెలకొంది. ఈ మూవీ రిలీజ్ కార్యక్రమంలో గ్రూప్ థియేటర్స్ అధినేత చదలవాడ కృష్ణమూర్తి, బీసీ నాయకులు వి.జగన్నాథం వారాహి డెవలపర్స్ బాల్జీ, నటీనటులు హీరో లోకేష్ ఆగేరి హీరోయిన్ హారిక రాయచోటి సాయి డాన్ గణేష్ సునంద భాను ప్రియా డాక్టర్ శీలా లోకనాదం పాల్గొన్నారు.

# కువైట్‌లో తెలుగు కళల వైభవానికి పట్టం

**తిరుపతి మేజర్‌న్యూస్:** కువైట్‌లో తెలుగు కళాసమితి నిర్వహించిన డీఎస్పీ లైవ్ కార్యక్రమం తెలుగు కళల వైభవానికి, సమాజ ఐక్యతకు, సాంస్కృతిక ప్రతీకగా నిలిచింది. మన్సోరియాలోని అల్ అరబీ స్పోర్ట్స్ క్లబ్ వేదికగా జరిగిన ఈ కచేరీకి 5,000 మంది సంగీతాభిమానులు హాజరు కావడంతో కువైట్?లో ఎక్స్‌పాట్ కమ్యూనిటీలో ఇప్పటివరకు జరిగిన అతిపెద్ద ఈవెంట్‌గా రికార్డుల్లో నిలిచింది. భారతీయ సినీ ప్రపంచంలో సంచలన సంగీత దర్శకుడు దేవిశ్రీప్రసాద్ తన ఎనర్జిటిక్ ప్రదర్శనలతో వేదికను కదిలించాడు. తొలి బీట్ మొదలు కొని చివరి వరకు ప్రేక్షకులు నిలబడి పాటలతో పాటు నృత్యం చేస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు. తెలుగు, తమిళం, హిందీ భాషల్లో డీఎస్పీ అందించిన సూపర్‌హిట్ పాటలు కువైట్ రాత్రిని సంగీత మహోత్సవంగా మార్చాయి. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా తుడా చైర్మన్ సి.దివాకర్ రెడ్డి హాజరై కువైట్‌లో తెలుగు సమాజం ప్రదర్శిస్తున్న ఐక్యత, సామాజిక స్ఫూర్తిని అభినందించారు. బహుళసాంస్కృతిక వాతావరణంలో తెలుగు సంస్కృతికి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చినందుకు టికెఎస్‌ను శ్లాఘించారు. అనంతరం నిర్వాహకులు దేవిశ్రీప్రసాద్ను ఘనంగా సత్కరించారు.



# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ

## మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

**తడ, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం నిరంకుశ పాలనకు



నిదర్శనంగా మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ అని మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. తడ మండలంలోని ఆయన సొంత గ్రామమైన కాదలూరు గ్రామంలో ఆదివారం ప్రభుత్వ వైద్య కళాశాలలకు వ్యతిరేకంగా నిర్వహిం చిన కోటి సంతకాలసేకరణ రచ్చబండ కార్యక్ర మం నిర్వహించారు. అనంతరం తడ కండ్రిగ పంచాయతీలో గుమ్మడిపూడి కాలనీలో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజల సంక్షేమం కన్నా కార్పొరేటర్ల ప్రయోజనాలు ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. అన్ని మెడికల్ కళాశాలలో నారాయణ కుటుంబ సభ్యులకు వాటాలు ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారన్నారు. వైద్య కళాశాల ప్రైవేటీకరణ నిర్ణయం చారిత్రక తప్పిదంగా నిలిచిపోతుందని మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి మెడికల్ కళాశాలలను తీసుకొచ్చి వాటిలో కొన్ని కళాశాలలను నిర్మాణాలు పూర్తి చేసి మెడికల్ సీట్లను కేటాయించేలా కృషి చేశారని గుర్తు చేశారు కానీ కూటమి ప్రభుత్వం వాటిని ప్రైవేటీ కరణ చేయాలని చూస్తుందని వీటన్నింటినీ ప్రజలంతా గమనిస్తు న్నారని కూటమి ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. కూటమి ప్రభుత్వం నిర్ణయం పేద వైద్య విద్యార్థులకు శాపంగా మారిందని వైసీపీ ప్రభుత్వం కోటి సంతకాల కార్యక్రమం చేపడుతుండడంతో ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటున్న కూటమి ప్రభుత్వాన్ని ఎదిరించి ఉద్యమాల ద్వారా ఎండగట్టేందుకు ప్రభుత్వం వ్యవహరిస్తున్న కోటి సంతకాలతో పేదవిద్యార్థుల తలరాతలు ముడిపడి ఉన్నాయన్నారు పేద విద్యార్థులకు వైద్యవిద్య దూరం చేస్తే ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం తడ మండల అధ్యక్షుడు, తడ సర్పంచ్ కెలవి ఆర్ముగం ఆధ్వర్యంలో నిర్వహించిన కోటి సంతకాల కార్యక్రమానికి, రచ్చబండ కార్యక్రమానికి కాదలూరు పంచాయతీలోని ప్రజలు, తడ కండ్రిగ పంచాయతీ నందు గుమ్మడిపూడి కాలనీ ప్రాంతంలో నిర్వహించిన రచ్చబండ, కోటి సంతకాల కార్యక్రమానికి మహిళలు నియోజకవర్గ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. ఈ కార్యక్రమంలో తడ మండల వైఎస్సార్సీపీ సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, తడ మండల వైఎస్సార్సీపీ అను బంధ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# చేపల మృతితో లబోదిబోమంటున్న రైతు రామిరెడ్డి

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** రామచంద్రపురం మండలంలోని సురావారిపల్లి గ్రామానికి చెందిన రైతు రామిరెడ్డి తన చేపలకుంటలో చేపలు మృతి చెందడంతో లబోదిబోమంటున్నాడు ఆదివారం రామచంద్రాపురం మండల కేంద్రంలో రైతు రామిరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ తనకున్న పొలంలో సుమారు 75 సెంట్లు భూమిలో చేపల కుంటను త్రవ్వి చేపలు పెంచుతున్నానని తెలిపారు ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు చేపలగుంటలో విషం కలపడంతో చేపలన్నీ మృతి చెందాయని ఆవేదన వ్యక్తం చేశారు మృతిచెందిన చేపల విలువ సుమారు రూ.5 లక్షలు ఉంటుందని తెలిపారు. తాను అప్పులు చేసి చేపల పంట సాగు చేశానని చేపలు మృతి చెందడంతో తన పరిస్థితి అగమ్యగోచరంగా ఉందన్నారు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని కోరారు.



# సబ్‌రిజిస్ట్రార్లా... మాజాకా..!

(మొదటిపేజీ తరువాయి)

నకిలీ రిజిస్ట్రేషన్ దారులకు కేరాఫ్‌గా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు నేడు పనిచేస్తున్నాయి. ప్రభుత్వానికి చెల్లించాల్సిన నగదుతో పాటు అదనంగా స్టాంపు రైటర్లు, సబ్ రిజిస్ట్రార్ కుమ్మక్కై లక్షల్లో మామూళు తీసుకుని రిజిస్ట్రేషన్లు చేస్తున్నారు. కోట్లాది రూపాయల భూములకు లక్షల్లో మామూళ్ళు తీసుకొని నకిలీ భూములకు 5 శాతం డబ్బులు తీసుకొని రిజిస్ట్రేషన్లు దర్జాగా చేసేస్తున్నారు. నకిలీ రిజిస్ట్రేషన్ దారులకు కేరాఫ్ గా జిల్లాలో ఉన్న సబ్ రిజిస్టర్ కార్యాలయాలు పనులు కానిస్తున్నారు జిల్లాలో ఎక్కడా రిజిస్టర్ కాని భూములకు పర్సంటేజీ ఎక్కువ శాతం ఇస్తే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రోజుల వ్యవధిలోనే రిజిస్ట్రేషన్లు జరిగిపోతున్నాయి. ప్రభుత్వానికి చెల్లించాల్సిన నగదుతోపాటు అదనంగా స్టాంపు రైటర్లు, సబ్ రిజిస్ట్రార్లు లక్షల్లో మామూళ్ళు తీసుకొని రిజిస్ట్రేషన్లు చేసేస్తున్నారు.ప్రభుత్వం రిజిస్ట్రేషన్ వ్యవస్థను ఆన్‌లైన్ చేయడంతో అక్రమ రిజిస్ట్రేషన్ లు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి మా సబ్– రిజిస్టర్ కార్యాలయం చిన్నదని చెబుతూనే ఆదాయ వనరులే లక్ష్యంగా రిజిస్ట్రార్లు రిజిస్ట్రేషన్ చేసేస్తున్నారు. ప్రభుత్వం ఇనాం భూములు, ప్రభుత్వభూములు, అసైన్డ్ భూములు రిజిస్ట్రేషన్ చేయకూడదని పక్కాగా ఆదేశాలు జారీచేసినప్పటికీ గ్రామకంఠం భూములు సచివాలయంలోనే రిజిస్ట్రేషన్ చేసేలా ఆదేశాలు జారీ చేసినప్పటికీ నిబంధనలకు విరుద్ధంగా సబ్ – రిజిస్ట్రార్ కార్యాలయాలు దేవాదాయ భూములు, ఇనాం భూములు, ప్రభుత్వ భూములు సర్వే నెంబర్లు మార్చేసి పట్టా భూములుగా చిత్రీకరించి రిజిస్ట్రార్లే రిజిస్ట్రేషన్కు సిగ్నల్ ఇస్తున్నారు. కోట్లాదిరూపాయలు భూములకు 20 లక్షల మేర మామూళ్ళు ఇస్తే రిజిస్ట్రేషన్లు జరిగిపోతున్నాయని విశ్వసనీయ సమాచారం. ఇందులో రేణిగుంట, తిరుపతి అర్బన్, తిరుపతి రూరల్ సబ్ రిజిస్ట్రార్లలో యదేచ్ఛగా రిజిస్ట్రేషన్లు జరిగిపోతున్నాయి. తిరుపతి జిల్లాలో భూ కబ్జా దారులకు నకిలీ భూములకు రిజిస్ట్రేషన్లు కేంద్రంగా రేణిగుంట మారిందంటే ఇట్లే అర్థమై పోతుంది. సబ్ రిజిస్ట్రార్లు జిల్లా రిజిస్ట్రార్లకు లక్షలకు లక్షల్లో మామూళ్ళు ఇచ్చి సబ్ రిజి స్ట్రార్లుగా వచ్చాం, వూరకనే చలానా కడితే రిజిస్ట్రేషన్ చేయాలా ప్రతిదానికి ఒకరేటు ఉంటుంది. నకిలీ భూ ములకు ఒకరేటు, నకిలీ సర్వే నెంబర్ కు ఒకరేటు, ఇనాం భూ ములకు ఒక రేటు, దేవాదాయ భూములకు ఒక రేటు మాదిరిగా ప్రభుత్వం చెప్పినట్లుగా ధరలు నిర్ణయించేసి రిజిస్ట్రేషన్లు చేసేస్తున్నారు. ఇదంతా తిరుపతి జిల్లా రిజిస్ట్రార్‌కు తెలిసే రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయని సమాచారం. అక్రమ రిజిస్ట్రేషన్లలో తలా పాపం తిలా పిడికెడు అన్న చందంగా జిల్లా రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్లు లక్షలకు లక్షలు రిజిస్ట్రేషన్ల పేరుతో దోచుకుంటున్నారు. ఇది చాలదన్నట్లుగా అక్రమాలు మాకు తెలుసు, ఎలా చేయాలో దారిచూపిస్తామని స్టాంపు రైటర్లు సైతం నకిలీ భూములు, ప్రభుత్వ భూములకు ధరలు ఫిక్స్‌డ్ చేసి రిజిస్ట్రేషన్లు చేసేస్తున్నారు. ఇదిలా ఉంటే రేణిగుంట సబ్ రిజిస్ట్రార్ పరిధిలో పరిశ్రమల్లో తయారైన వస్తువులకు గిరాకీ ఉండటంతో వ్యాపారస్తులు జోరుగా వ్యాపారంలో వచ్చిన ఆదాయంతో భూములు కొనుగోలు చేస్తున్నారు. స్టాంపు రైటర్లు లంచాల కోసం రిజిస్ట్రేషన్లు మేం చేయిస్తామని వ్యాపారస్తులను బురిడీ కొట్టిస్తున్నారు. మామూళ్ళు ఇస్తే ఏ భూమి అయినా రిజిస్ట్రేషన్ చేస్తాం. సబ్ రిజిస్ట్రార్ మావాళ్ళే, జిల్లారిజిస్ట్రార్ కు మామూళ్ళు ఇవ్వాలి. జిల్లాలో ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు మాకనుసన్నల్లోనే జరగుతుందని స్టాంపు రైటర్లు బహిరంగంగా చెప్పడం విశేషం. దోచుకో దాచుకో, పంచుకో అన్న చందంగా రిజిస్ట్రార్లు, స్టాంపు రైటర్లు భూముల రిజిస్ట్రేషన్ పేరుతో ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టి లక్షలకు లక్షలు దోచుకుంటున్నారు. నిబంధనల ప్రకారం జిల్లా లో ఉన్న సట్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో జరిగే రిజిస్ట్రేషన్లకు ప్రభుత్వానికి నెలనెలా కోట్లాదిరూపాయల ఆదాయం వస్తుంది. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టి రిజిస్ట్రార్లు, స్టాంపు రైటర్లు చేతులు కలిపి సొంతలాభం మాకే ఉండాలన్నట్లుగా అక్రమ రిజిస్ట్రేషన్లకు తెరలేపారు. అక్రమ రిజిస్ట్రేషన్లు నియంత్రిం చాల్సిన జిల్లారిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్లు నకిలీ రిజిస్ట్రేషన్లకు చేయూతనిస్తూ అక్రమ రిజిస్ట్రేషన్లకు కేరాఫ్‌గా మార్చేసారు. ప్రభుత్వ ఆదాయం కంటే సొంత ఆదాయమే కావాలన్నట్లుగా సబ్ రిజిస్ట్రార్లు వ్యవహరించడం చర్చకు దారి తీస్తుంది. ఇకనైనా జిల్లా ఉన్నతాధి కారులు స్పందించి ఆక్రమరిజిస్ట్రేషన్లపై చర్యలు తీసుకొని సక్రమంగా రిజిస్ట్రేషన్లు జరిగేలా చర్యలుతీ సుకొని ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చేలా చేయాలని తిరుపతి జిల్లా ప్రజలు కోరుతున్నారు. అక్రమాలకు పాల్పడుతున్న సబ్ రిజిస్ట్రార్లను, స్టాంపు రైటర్లపై కఠినంగా చర్యలు తీసుకోవాలని సామాన్య ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## పిల్లలు ఆలోచనలు, ప్రశ్నలు నాకు ప్రతిరోజూ కొత్తగా నేర్చుకోవాలనే స్ఫూర్తినిస్తున్నాయి

**పికెఎం - ఉడా చైర్మన్ డా. బి.ఆర్. సురేష్ బాబు**

**కుప్పం, మేజర్‌న్యూస్:** పిల్లలు ఆలోచనలు, ప్రశ్నలు తనకు ప్రతి రోజూ కొత్తగా నేర్చుకోవాలనే స్ఫూర్తిని ఇస్తున్నాయి అని పికెఎం ఉడా చైర్మన్ డా.బి.ఆర్.సురేష్ బాబు అన్నారు. రామకుప్పం మండలం, కేజీబీవీ పాఠశాలను ఆదివారం ఆయన సందర్శించారు. విద్యార్థులతో మమేకమై మాట్లాడిన ఆయన “పిల్లలతో మాట్లాడుతుంటే నాకు ఎంతో ఆనందం కలిగిందన్నారు. వారి ఆలోచనలు, ప్రశ్నలు నాకు ప్రతి రోజూ కొత్తగా నేర్చుకోవాలనే స్ఫూర్తిని ఇస్తున్నాయన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఁఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యా రంగ అభివృద్ధికి, ముఖ్యంగా కుప్పం నియోజకవర్గం విద్యా ప్రగతికి, ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## నాలుగు వారముల గంగ జాతర కరపత్రాలు ఆవిష్కరణ

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా చంద్రగిరి పట్టణంలో నాలుగు వారాల గంగ జాతరను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు గ్రామస్తులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. అందులో భాగంగా ఆదివారం గ్రామ పినపెద్దలు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నాని 4, గంగ జాతర కరపత్రాలను ఆవిష్కరించారు. చంద్రగిరిలో నిర్వహించే గంగ జాతరకు ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రత్యేకంగా గ్రామ పినపెద్దలు. ఆహ్వానించారు. గంగ జాతర జరిగే కార్యక్రమాలు, గంగ జాతర విశేషాలపై ఎమ్మెల్యేకు పినపెద్దలు వివరించారు. పార్టీలకు అతీతంగా అంగరంగ వైభవంగా గంగమ్మ జాతరను నిర్వహించాలని పిన పెద్దలకు ఎమ్మెల్యే పులివర్తి నాని కోరారు.



## ఏనుగుల వలన ఎలాంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా చూడాలి



**పలమనేరు, మేజర్‌న్యూస్:** ఏనుగుల వలన ఎలాంటి ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరగకుండా చూడాలి అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఆదివారం పలమనేరు మండలంలోని ముసలిమడుగు కుంకి ఏనుగులశిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. జిల్లాలో ఒకరోజుపర్యటన భాగంగా ఉపముఖ్యమంత్రికి హెలిపాడ్ నందు అధికారులు అనధికారులు స్వాగతం పలికారు స్వాగతం పలికిన వారిలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఎమ్మెల్యేలు చిత్తూరు గురజాల జగన్‌మోహన్, పూతలపట్టు మురళీమోహన్, స్థానిక ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి, చూడ చైర్మన్ కటారి హేమలత, జిల్లా ఎస్పీతుషార్ దూడి, డీఎఫ్ఓ సుబ్బరాజు సంబంధిత అధికారులు పాల్గొన్నారు, అనంతరం హనుమాన్ ప్రాజెక్ట్ అంశంపై లైన్ డిపార్ట్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పర్యావరణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కాంతి లాల్ దండే, వన్యప్రాణుల అదనపు అధికారి శాంతి ప్రియ పాండే, అటవీ సంరక్షణ అధికారి అనంతపురం సర్కిల్ ఆర్.యశోదభాయి. పాల్గొన్నారు. ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ మానవ-ఏనుగుల సంఘర్షణ (హెచ్‌ఈసి)ను సమర్థవంతంగా నిర్వహించడానికి, అడవి ఏనుగులను మార్గనిర్దేశం చేయడానికి, నియంత్రించడానికి, సురక్షితంగా అడవికి తరిమికొట్టడానికి ప్రత్యేకంగా శిక్షణ పొందిన కుంకి ఏనుగులు–పెంపుడు ఏనుగుల అత్యవసర అవసరాన్ని అటవీశాఖ గుర్తించిందని తెలిపారు. 2020–21, 2025–26 మధ్య, ఆంధ్రప్రదేశ్‌లోని దక్షిణ అటవీ విభాగాలు, ముఖ్యంగా చిత్తూరు–పలమనేరు–కుప్పం ప్రకృతి దృశ్యంలో పునరావృతమయ్యే మానవ –ఏనుగుల సంఘర్షణ సంఘటనలను ఎదుర్కొన్నాయి. ఈ కాలంలో, ఏనుగుల దాడి కారణంగా 23 మానవ ప్రాణాలు, 34పశువులు 4,000 ఎకరాలకు పైగా పంటలు నాశనమయ్యాయి, మొత్తం పరిహారం చెల్లింపు రూ.426లక్షలకు మించిపోయింది. అటవీప్రాంతం అంచున ఉన్న అనేక గ్రామాలకు, ఈ సంఘర్షణ రోజువారీ జీవితంలో ఒక భాగమైంది. రైతులు తమ పంటలను రక్షించుకోవడానికి రాత్రిపూట మేల్కొని ఉండాల్సి వచ్చింది. 2025 మే 21న, శిక్షణ పొందిన నాలుగు కుంకి ఏనుగులు – కృష్ణ, అభిమన్యు, రంజన్ కర్ణాటక నుండి రప్పించబడి ముసలమడుగులో ఉంచబడ్డాయి.అదనంగా, రెండు రాష్ట్ర ఏనుగులు, జయంత్, వినాయక్‌లను నానియాల ఏనుగు శిబిరం నుండి బదిలీ చేశారు, తద్వారా తక్షణ క్షేత్రస్పందన సామర్థ్యం గల ఆరు ఏనుగుల బృందాన్ని ఏర్పాటు చేశారు. వన్యప్రాణులను సంరక్షించవలసిన బాధ్యత మనందరిపై ఉన్నదని పేర్కొన్నారు. హనుమాన్ ప్రాజెక్టు లైన్ డిపార్ట్మెంట్లో అందరూ పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని తెలిపారు. కుంకీ ఏనుగులు ప్రత్యేకంగా చేసిన ప్రదర్శన ఆకట్టుకుంది. క్రమబద్ధంగా కుంకీ ఏనుగులు వరుసగా వస్తూ ఘీంకారం చేస్తూ పవన్‌కళ్యాణ్‌కి సెల్యూట్ చేశాయి.



అనంతరం అడవిలో లభ్యమయ్యే వివిధ రకాల కలపను ఏనుగుల సహాయంతో ఎలా బయటకు తీసుకు వచ్చేది ఏనుగుల చేత ప్రదర్శింపజేశారు. మానవ, ఏనుగుల మధ్య ఘర్షణ తలెత్తినప్పుడు మదపుటేనుగుల గుంపు, నివాసాలు, పంటపొలాల వైపు వస్తున్నప్పుడు వాటిని ఎలా నియంత్రించాలో ప్రత్య క్షంగా కుంకీ ఏనుగుల చేత చేయించి న ప్రదర్శన ఆకట్టుకుంది. మదపుటే నుగులు అదుపు తప్పినప్పుడు వాటికి ఓప్రత్యేకంగా మత్తుఇచ్చి వాటి కోపాన్ని ఎలాఅణిచి వేస్తారన్నది మావటీలు పవన్‌కళ్యాణ్‌కు చూపించారు. మత్తు ఇచ్చే ఇంజెక్షన్ గన్‌ను ఆసక్తిగా తిలకించారు. కుంకీ ఏనుగులు చేసిన ప్రదర్శనలు ఉపముఖ్యమంత్రి ఆసక్తిగా తిలకించారు. అనంతరం ఏనుగులకు ఆయన స్వయంగా బెల్లం ఆహా రం అందించారు. అనంతరం గజరాజుల ఆశీర్వచనం తీసుకున్నారు. ముసలమడుగు ఏనుగుల క్యాంపు ప్రారం భోత్సవం అనంతరం పవన్‌కళ్యాణ్ అటవీశాఖ ఆధ్వర్యం లో ముసలమడుగులో ఏర్పాటు చేసిన నూతన ఏనుగుల క్యాంపును ప్రారంభించారు. అందుకు సంబంధించిన శిలాఫలకాన్ని ప్రారంభించారు. ఏనుగుల క్యాంపులో ఏర్పాటు చేయనున్న గజారామం నగర వనానికి పునాది రాయి వేశారు. సౌరశక్తితో పనిచేసే వేలాడే అటవీ ఏనుగుల నిరోధక కంచె నిర్మాణానికి పవన్‌కళ్యాణ్ పునాదిరాయి వేశారు. మియావకీ తరహా ప్లాంటేషన్‌కి శ్రీకారంతక్కువ విస్తీర్ణంలో ఎక్కువ మొక్కలు పెంచడం ద్వారా అడవిని పెంపొందించే మియావకీ తరహా ప్లాంటేషన్‌కు, ముసలమడుగు కుంకీ ఏనుగుల శిక్షణ కేంద్ర వద్ద పవన్‌కళ్యాణ్ శ్రీకారం చుట్టారు. 250 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఈ ప్లాంటేషన్‌ను ఏర్పాటు చేశారు. ఉసిరి మొక్కను నాటి పవన్‌కళ్యాణ్ ఈ దట్టమైన అడవుల పెంపకం కార్యక్రమాన్ని ప్రారంభించారు. మీటరకు ఒక్కటి చొప్పున నాటిన మియావకీ ప్లాంటేషన్‌ను



స్వయంగా మొబైల్‌లో వీడియో తీసుకున్నారు. మావటీలకి ఉపముఖ్యమంత్రి రూ.50 వేలు బహుమానం కర్ణాటక ప్రభుత్వం నుంచి కుంకీ ఏనుగులను స్వీకరించేట ప్పుడు వీటిని జాగ్రత్తగా చూసుకుంటా మని పవన్ కళ్యాణ్ చెప్పారు. ఆ విధంగానే పలమనేరు ఎలిఫెంట్ క్యాంపులో మావటీలు కుంకీల సంరక్షణ బాధ్యతలు చూసుకుంటున్నారు. వారి పని తీరు మెచ్చుకుంటూ పవన్ కళ్యాణ్ తన సొంత డబ్బులు రూ.50వేలు బహుమానంగా అందించారు.

## వైఎస్.జగన్‌ను కలిసిన వైకాపా విద్యార్థి విభాగ సభ్యులు సురేష్

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** మండల వైయస్సార్ యువనాయకులు నియోజకవర్గ విద్యార్థి విభాగ సభ్యుడు సురేష్ మాజీ ముఖ్యమంత్రి రాష్ట్ర వైయస్సార్ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డిని కలిసి నియోజకవర్గంలో జరుగుతున్న అక్రమ కేసులపై జగన్మోహన్ రెడ్డికి తెలియజేశారు ఆయన సానుకూలంగా స్పందించి నియోజకవర్గంలో ఉండే నాయకులు కార్యకర్తలు ఎన్ని కేసులు పెట్టినా అధైర్య పడు వద్దని సురేష్‌కు భరోసా ఇచ్చారని సురేష్ తెలిపారు.



## కార్వేటినగరం, వెదురుకుప్పం మండలాలను తిరుపతి జిల్లాలో చేర్చండి

**కార్వేటినగరం (మేజర్‌న్యూస్):** పలమనేరు కుంకి ఏనుగుల శిక్షణ శిబిరాన్ని సందర్శించ డానికి విచ్చేసిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను ఏపీ రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ నియోజకవర్గ జనసేన ఇన్చార్జి డాక్టర్ పొన్న యుగంధర్ ఆదేశాల మేరకు ఇంచార్జ్ సతీమణి చామంతి రెడ్డి, జనసేన నాయకులతో కలిసి డిప్యూటీ సీఎం మర్యాదపూర్వకంగా కలిసి నియోజ కవర్గ సమస్యలపై వినతిపత్రాలను అందజేశారు. కార్వేటినగరం, వెదురుకుప్పం మండలాల ను తిరుపతి జిల్లాలో కలపాలి. కార్వేటినగరం మండల కేంద్రం నుంచి పచ్చికాపలం మీదు గా, చవట గుంట మీదుగా కొత్తపల్లి మిట్టవరకు డబుల్ రోడ్డు వేసి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు పాల్గొన్నారు.



## రాష్ట్ర వడ్డెర సంఘం కమిటీ నియామకం

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** రాష్ట్ర వడ్డెర సంఘం శ్రీకాళహస్తి నియోజకవర్గం కమిటీ సభ్యులు నియామకం చేపట్టిన రాష్ట్ర వడ్డెర అధ్యక్షులు దేవళ్ళ మురళి మరియు తిరుపతి జిల్లా అధ్యక్షులు దేవెళ్ల రమణ. ఆయన ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం వడ్డెరసంఘం అధ్యక్షులు చంద్రగిరి చంగలరాయులు ప్రధాన కార్యదర్శి తమ్మిశెట్టి రవీంద్ర, ఉపాధ్యక్షులుగా చల్ల గంగరాజు నియమితులయాలు. వీరికి నియామకపత్రాలు అందించి పూలమాలలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు.



## మహిళా ప్రాంగణం భూమిని పరిశీలించిన బొజ్జల బృందమ్మ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం మహిళా ప్రాంగణాన్ని బొజ్జల బృందమ్మ పరిశీలించారు. పరిశీలించి ప్రాంగణం భూమిని ఆక్రమించిన అక్రమదారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మహిళ ప్రాంగణం భూమికి సంబంధించి దీర్ఘకాలికంగా సమస్య కొనసాగుతున్నది. ఇప్పటికైనా సమస్య పరిష్కరించి మహిళ ప్రాంగణం భూమి కాపాడాలని తెలుగుదేశం మహిళ నేతలు కోరుతున్నారు.



## సూర్యప్రకాష్ కుటుంబానికి బొజ్జల బృందమ్మ పరామర్శ

**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని పాపానాయుడుపేట గ్రామం అర్జున్ బాబు అన్న సూర్యప్రకాష్ సతీమణి లక్ష్మీ ఇటీవల స్వర్గస్తుల య్యారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ ఆదివారం వారి నివాసంకు విచ్చేసి వారి చిత్ర పటానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యుల ను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వంగనూరు కృష్ణప్ప, మేకలత్తూరు అర్జున్ బాబు, రవి కుమార్. దొర కృష్ణ, సుబ్రహ్మణ్యం, కంద వేలు మురుగన్, సూరకాని శ్రీనివాసులు, ముత్తప్ప మొదలి, కృష్ణయ్య గ్రామస్తులు పాల్గొన్నారు. అనంతరం శ్రీకాళహస్తి మండలం కమ్మ కొత్తూరు గ్రామంలోని పచ్చ శ్రీనివాసులు నాయుడు అమ్మమ్మ ఇటీవల అనారోగ్యానికి గురై హాస్పిటల్ నందు చికిత్స తీసుకుంటుండగా వారిని హాస్పిటల్ నందు బొజ్జల బృందమ్మ పరామర్శించారు.



## విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న చల్లా బాబు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని భీమగాని పల్లి పంచాయతీ బోడినాయని పల్లి గ్రామం నందు ఆదివారం శ్రీ సీత, రామలక్ష్మణ, హనుమత్ సమేత శ్రీరామచంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ఠ, మహా కుంభాభిషేక మహోత్సవమును గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆలయ ధర్మకర్త దామోదరం గ్రామస్తుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా నియోజకవర్గ ఇంచార్జ్ చల్లా రామచంద్రారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపిమండల అధ్యక్షులు మాధవ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ సమీపతి యాదవ్, సీనియర్ టిడిపి నాయకులు సి.వీరెడ్డి , రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీకాంత్, పోలీస్ గిరి, చౌడేపల్లిటిడిపి మండల అధ్యక్షులు గువ్వల రమేష్ రెడ్డి, రొంపిచర్ల టిడిపిమండల అధ్యక్షులు ఉయ్యాల రమణ, రవి నాయుడు పాల్గొన్నారు.



# ఘనంగా నాయుడమ్మ డైరీ ఫామ్ ప్రారంభం

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** నాయిడమ్మ డైరీ ఫార్మ్ ఆధ్వర్యంలో తుమ్మలగుంట రోడ్లో నూతనంగా ఏర్పాటుచేసిన పాలు, పెరుగు నెయ్యితో పాటు ఆహార పదార్థాల ఉత్పత్తుల విక్రయ కేంద్రాన్ని ఆది వారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజ్వలన చేసి విక్రయకేంద్రాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లా డుతూ కలిసితరహిత స్వచ్ఛమైన ఆవు, గేదె పాలు, నెయ్యి, పెరుగు వంటి వాటిని ప్రజలకు సరసమైన ధరలకు అందించడంతో పాటు పాల ఉత్పత్తులతో తయారు చేసిన ఆహార పదార్థాలను ఈ కేంద్రం ద్వారా ప్రజలకు అందించడం అభినందనీయమన్నారు. ఈ అవకాశా న్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. నాయుడమ్మ డైరీ ఫామ్ అధినేత లక్ష్మీ భవాని మాట్లాడుతూ నేటి ఆధునిక ప్రపంచంలో అన్ని కలుషితమవుతున్నాయని, స్వచ్ఛమైన ఆవు గేదె పాలు ప్రజలకు అందించాలని ఆకాంక్షతో ఆడపారెడ్డిపల్లిలో డైరీ ఫామ్‌ను ఏర్పాటు చేసి తద్వారా తయారుచేసిన స్వచ్ఛమైన న్యాయమైన పాల ఉత్పత్తి పదార్థాలను ప్రజలకు అందించేందుకు నాయనమ్మ డైరీఫార్మ్ విక్రయ కేంద్రాన్ని ప్రారంభించామన్నారు. తమ విక్రయ కేంద్రంలో స్వచ్ఛమైన నాణ్యమైన గేదె, ఆవు పాలతో పాటు నెయ్యి, తాజా పెరుగు, పన్నీర్, జీరో శాతంతో పాలు పన్నీరు లభిస్తాయన్నారు. అంతకుముందు ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే నానికి ఘనస్వాగతం పలికారు. నాయిడమ్మ డైరీ ఫామ్ విక్రయ కేంద్రంలో పాల పదార్థాలను కొనుగో లు చేశారు. ఎమ్మెల్యే పులివర్తి నానిని, తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డిని నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తుడా చైర్మన్ డాక్టర్ సి దివాకర్ రెడ్డి, తిరుపతి రూరల్ టీడీపీ మండలాధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, అనిమినేని మధు, వై.శ్రీధర్ నాయుడు, కత్తి సుధా గౌడ్, వి.లోకేష్ నాయుడు, వి.రమేష్ నాయుడు, అవిలాల సుధా, కటారి మోహన్, మంగళం నాని, స్థానిక టిడిపి నాయకులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## అక్రమ కేసుల్లో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి బయటపడతారు

### వైసీపీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** అక్రమ కేసుల్లో నుంచి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తొందరగానే విడుద లవుతారని వైసిపి మండల అధ్యక్షుడు ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. ఆది వారం రామచంద్ర పురం మండల కేంద్రంలో నాయకులు కార్యకర్తలతో కలిసి భారీ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే చెవి రెడ్డి భాస్కర్ రెడ్డికి ప్రజగుండెల్లో చెక్కుచెదరని అన్నారు మద్యం జోలికి వెళ్ళని ఎమ్మెల్యే ను కూటమిప్రభుత్వం తప్పుడు కేసులు బనాయించి జైలు పాలు చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు ఆయన చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్ర మాలు ప్రజలు ఎప్పుడు మరిచిపోలేరన్నారు. ఈ కార్యక్రమంలో రాయల చెరువు సర్పంచ్ మాదాస్ మురుగయ్య, అనుపల్లి పంచాయితీ సర్పంచ్ గోవర్ధన యాదవ్, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు యోగానంద రెడ్డి, గిరిధర్ రెడ్డి, ఇరగం రెడ్డి, కేసువులు రెడ్డి, గోపీనాథ్ చౌదరి, మధు నాయుడు, సెందిల్ కుమార్, మారయ్య, శంకర్ రెడ్డి, ఎస్సీ నాయకులు వెంకటేష్, చంద్రబాబు, పాటూరు మధు, ఎద్దుల రాజేష్, శంకరయ్య, నరేష్, జై చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అంటూ నినాదాలతో మండల కేంద్రంలో తమ నాయకుని జన్మదిన వేడుకలు సంబరాల్లో అంబరాన్నంటాయి. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## నేడు డయల్ యువర్ ఎపిఎస్పీడీసీఎల్ సిఎండి

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** విద్యుత్ వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారం కోసం ఈనెల 10వతేదీన డయల్ యువర్ ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆ సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి ఆది వారం ఒక ప్రకటనలో పేర్కొన్నా రు. దయల్ యువర్ సిఎండి కార్యక్రమం ద్వారా తిరుపతి, చిత్తూరు, నెల్లూరు,కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల నుంచి వినియోగదారు లు తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురా వచ్చని తెలిపారు. వినియోగదారుల సమస్యలను ఆయా ప్రాంతాల్లో సాంకేతిక అంశాలను పరిగణలోనికి తీసుకుని సత్వరం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సదవకాశాన్ని విద్యుత్తు వినియోగదారులు సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారానే కాకుండా వినియోగదారులు విద్యుత్ శాఖ టోల్ ఫ్రీ నంబర్లు 1912 లేదా1800425 155333కు కాల్ చేయడం లేదావాట్సాప్ నంబరు: 91333 31912కు చాట్ చేయడం ద్వారా కూడా విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా పరిష్కరించు కోవచ్చని తెలిపారు.



# నివాసం కోల్పోయిన బాధితురాలికి రూ.50వేలు చెక్ అందజేత

**కార్వేటినగరం (మేజర్‌న్యూస్):** కార్వేటినగరం మండలం, అన్నూరు పంచాయతీ, చౌటూరు గ్రామంలోకి ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం.థామస్ మేధా తుపాను వల్ల ఇల్లు కోల్పోయిన కుటుంబానికి జిల్లా కలెక్టర్కు దృష్టికి తీసుకోగా వారు పరిశీలించి జ్ఞానమ కు 50 వేల రూపాయలు చెక్కును లబ్దిదారులకి అందజేశారు. అదే కాకుండా ఆ కుటుంబానికి రూ.90వేల జిల్లా నుంచి నూతనంగా ఇల్లు నిర్మించుకునేందుకు రెండు లక్షల 35000 ఆర్థిక సహాయం అందిస్తుందని ఈమె ఇల్లు నిర్మించుకోవా లన్నారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చౌటూరు కృష్ణ సముద్రం, స్మశాన వాటిక సర్వే నిర్వహించి రోడ్డు స్మశాన వాటిక ప్రహరీ గోడ నిర్మిస్తామన్నారు. మురికి కాలువ త్రాగునీటి ట్యాంకు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకి వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా కృష్ణ సముద్రం చెరువులో ఏర్పాటు చేసిన జగనన్న కాలనీలో నీరు నిల్వ ఉండడంతో దాన్ని పరిశీలించి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటా మన్నారు. పుత్తూరు నుండి గొల్ల కండ్రిగ మీదుగా బెంగళూరు బస్సు గతంలో నడిపే వారిని పునరుద్ధరించాలన్నారు. కార్వేటినగరం నుండి కలికిరిండ్లు మీదుగా కేవిం పురం అన్ని కుప్పం మీదుగా గోపిశెట్టిపల్లి మీదుగా పల్లిపట్టువరకు తిరుపతి బస్ సర్వీసు నడపాలన్నారు. గొల్ల కండి సర్వీసులు అదనపు బస్సులు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కి మాజీ సర్పంచ్ సోమశేఖర్ వినతిపత్రం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రాయ్ యాదవ్, సింగల్ విండో అధ్యక్షులు మాదిరాజు జనార్ధన్ రాజు, మండల పార్టీ అధ్యక్షులు చంగల్రాయ్ యాదవ్, రాజా, అప్పలరాజు, నాగభూష ణం, మాదిరాజు మురళీకృష్ణ, గ్రామస్తులు, రుక్కు బాబు, నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. ట్రైనింగ్ ఎస్సై రమేష్ నాయక్ గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.



## ఘనంగా టీడీపీ మహిళ నాయకురాలు కుమారి జన్మదినం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి తెలుగు మహిళ నాయకురాలు కుమారి జన్మదినం సందర్భంగా ఊరుదురులో బొజ్జల బృందమ్మ తెలుగు మహిళలు ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ మహిళా నాయకులు పాల్గొన్నారు.

## వైయస్సార్ పార్టీ కోటి సంతకాలు సేకరణ



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్.జగన్ మోహన్ రెడ్డి, శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆదేశాలు మేరకు ఆదివారం ఏర్పేడు మండలం ఏర్పేడు గ్రామంలో కోటి సంతకాలు సేకరణ కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు కూనాటి రమణయ్య యాదవ్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు నల్లపాలెం శివయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మోహన్‌రెడ్డి, గాదె రాజేశ్వరి, చింత బాలప్రసాద్ యాదవ్, లోకనాథరెడ్డి, సీతారామిరెడ్డి, చెంగల్రాయులు, ప్రభు, లోకేష్‌యాదవ్, రాజులపాలెం రమేష్, శేఖర్‌రెడ్డి, జల్లి రమణయ్య, అంజిమేడు శివ, చిందేపల్లి సుమన్, పెంచలరెడ్డి, నల్లపాలెం సాంబయ్య, శీను, వీరయ్య పాల్గొన్నారు.

## పేదలకు ఉచిత వైద్య శిబిరం



**పలమనేరు, మేజర్‌న్యూస్:** గంగవరం మండలంలోని కీలపట్ల గ్రామంలో ఆదివారం ఉదయం 9 గంటలకు నుండి మధ్యాహ్నం 1గంట వరకు క్రిష్ణమ్మగారి జీవన ధార ఫౌండేషన్ ఆధ్వర్యంలో కీలపట్ల హైస్కూల్ నందు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడమైనది. వైద్య శిబిరంలో డాక్టర్ సుబ్రహ్మణ్యం, రిటైర్డ్ డిప్యూటీ సివిల్ సర్జన్. ఏరియా హాస్పిటల్ .డాక్టర్ సావిత్రి, జనరల్ ఫిజీషియన్.డాక్టర్ రాజేష్, డెంటల్ సర్జన్.డాక్టర్ ఎం గురు వినుష్,పాల్గొని వైద్య సేవలు అందించారు. 200మందికి షుగర్ పరీక్షలు.బిపి, పరీక్షలు నిర్వహించి వైద్యులు వైద్య సేవలు అందించారు. వారందరికీ వైద్య సేవలు అందిస్తూ మందులను ఉచితంగా అందజేశారు. ఉచిత వైద్య శిబిరంలో విచ్చేసినటువంటి వైద్య నిపుణులను వారు అందించినటువంటి వైద్య సేవలను గుర్తించి క్రిష్ణమ్మగారి జీవన ధార ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు క్రిష్ణమ్మగారి జనార్దన్, ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కీలపట్ల హైస్కూల్ వారు సహకరించినందుకు హైస్కూల్ హెచ్ఎంకు, హిందీ టీచర్ చంద్రయ్యకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి సేవలు అందించినటువంటి సభ్యులు ఫార్మసిస్ట్ నిరుపమ, అరుణ, ప్రసన్న, సుకన్య, నిర్మల్, మంజుల, శక్తి, నాగేంద్ర, కిరణ్, జగన్నాధం, ఎన్టీఆర్ ప్రసాద్, వెంకటరమణ, గంగాధర్, మనోహర్, జీ వి రమణ, హేమగిరి, ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## సాఫ్ట్వేర్‌తో మెరుగైన అభివృద్ధి: సీపీఓ దేవికుమారి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నేటి ఆధునిక సమాజంలో ప్లానింగ్ విభాగంలో నూతనంగా ప్రవేశపెట్టిన సాఫ్ట్వేర్ నైపుణ్యతను పెంచుకోవడంతో మెరుగైన అభివృద్ధి సాధించవచ్చని, ప్రతిఒక్కరూ నూతన సాఫ్ట్వేర్ నైపుణ్యతను పెంపొందించుకోవాలని తుడా సీపీవో దేవికుమారి పిలుపునిచ్చారు. ది అసోసియేషన్ ఆఫ్ ప్లానర్స్ అండ్ ఇంజనీర్స్ (టేప్) ఆధ్వర్యంలో టేప్ కార్యాలయంలో ఆదివారం లైసెన్స్ టెక్నికల్ పర్సన్స్ (ఎల్‌పీ)పై అవగాహన సదస్సు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఆమె విచ్చేసి ప్రసంగించారు. ప్లానింగ్ విభాగంలో ఎప్పటికప్పుడు చోటు చేసుకుంటున్న టెక్నాలజీని అందుబాటుకొని తద్వారా పనులను మరింత మెరుగు పరుచుకునే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. అనంతరం సాఫ్ట్వేర్లో నైపుణ్యత కలిగిన ఎల్పీపీ సందీప్, వంశీలు సాఫ్ట్వేర్లో వచ్చిన మార్పులను కూలంకషంగా వివరించారు. ఈ కార్యక్రమంలో టేప్ చైర్మన్ టి.వెంకటేష్ బాబు, ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి, నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శులు బంగారయ్య, శివశంకర్రెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శి నరేష్, సురేష్, సభ్యులు వసంతరావు, కిషోర్, రఘురామిరెడ్డి, అధిక సంఖ్యలో ఎల్పీపీ సభ్యులు పాల్గొన్నారు.

## వివాహిత అదృశ్యం



**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** బంగారుపాళ్యం గ్రామపంచాయతీ ఊటువంక గ్రామానికి చెందిన హరికృష్ణ భార్య భార్గవి (35) అక్టోబర్ 30వ తారీఖు సాయంత్రం ఐదు గంటల పైబడి ఇంటిలో నుండి వెళ్ళిపోయినది, కే.భార్గవి అను ఆమెకు ఇద్దరు పిల్లలు కలరు, ఆమె భర్త హరికృష్ణ కుటుంబీకులు, వారి బంధువుల ఇండ్లకు స్నేహితుల ఇండ్లకు వెళ్లి వెతికి ఆచూకీ లభ్యం కానందున నిన్నటి దినము భర్త హరికృష్ణ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి జరిగిన విషయం క్లుప్తంగా పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ టి.ప్రసాద్ తెలియజేసినాడు, ఎస్సై ప్రసాద్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కత్తి శ్రీనివాసులకు తెలియజేయగా సీఐ ఆదేశాల మేరకు ఎస్సై కేసు దర్యాప్తు చేసి కేసు నమోదు చేయడం జరిగినది.

# బినామీలకు కట్టబెట్టేందుకే ప్రైవేటీకరణ : ఎంపీపీ



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** బినామీలకు కట్టబెట్టేందుకే ప్రైవేటీకరణ చేస్తున్నారని కూటమి ప్రభుత్వానికి పాలన చేతకాక వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్న అసమర్థ కూటమి ప్రభుత్వాన్ని కోటి సంతకాల కార్యక్రమం ద్వారా నిలదీద్దామంటూ మండల ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి,నాయుడుపేట మండల అధ్యక్షులు ఒట్టూరు కిషోర్ యాదవ్ ప్రజలకు పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పేర్కొన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ఆదివారం నాయుడుపేట మండల పరిధిలోని కూచివాడ, చిలమత్తూరు గ్రామాల్లో ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి, మండల అధ్యక్షులు ఒట్టూరు కిషోర్‌కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ తమ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పిలుపు మేరకు కూటమి ప్రభుత్వం వైద్య కళాశాలలను ప్రైవేటీకరణకు చేస్తున్న కుట్రలను కోటి సంతకాలు పూర్తి చేయడం ద్వారా అడ్డుకుంటామన్నారు. అనంతరం స్థానిక వైసీపీ నాయకులతో కలిసి రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పేద విద్యార్థులకు వైద్య, విద్యను దూరం చేసే కుట్రకు కూటమి సర్కార్ తెరలేపిందని ఈ కుట్రను కోటి సంతకాలతో తిప్పి కొట్టాలంటూ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు శంకరయ్య, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సుధాకర్ రెడ్డి, చంద్రారెడ్డి, రాయపు చిన్నయ్య, పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా చెవిరెడ్డి జన్మదిన వేడుకలు

**ఆశ్రమాల్లో అన్నదానం, ఆలయాల్లో పూజలు**

**పాకాలలో జరిగిన జన్మదిన వేడుకల్లో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి**

**చంద్రగిరిలో 53 కేజీల భారీ కేక్ కట్‌చేసిన హర్షిత్‌రెడ్డి**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రతి మండల కేంద్రంలో జన్మదిన



వేడుకలను నిర్వహించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున అక్కడకు హాజరై చెవిరెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి.. హ్యాపీ బర్త్‌డే టు చెవిరెడ్డి అన్న.. అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్‌సీపీ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పాకాల మండలంలో జరిగిన చెవిరెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొనగా చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి చంద్రగిరి, తిరుపతి రూరల్ మండలాల పరిధిలో జరిగిన వేడుకలకు హాజరయ్యారు. ఉమ్మడి శెట్టిపల్లి పంచాయతీకి చెందిన పార్టీ నేతలు ఆలయాల్లో పూజలు చేసి కొబ్బరికాయలు కొట్టడంతో పాటు కేక్‌కట్ చేసి అన్నదానం నిర్వహించారు. చిన్నగొట్టిగల్లు, ఎర్రావారిపాలెం, రామచంద్రాపురం మండల కేంద్రాల్లో పార్టీ నేతలు, కార్యకర్తలు తమ అభిమాన నాయకుడు చెవిరెడ్డి జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా చంద్రగిరి మండలంలోని టవర్‌క్లాక్ వద్ద 53కేజీల భారీ కేక్‌ను మండల పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి చేతుల మీదుగా కట్ చేయించారు. అనంతరం చెవిరెడ్డి జన్మదినంను పురస్కరించుకుని బస్టాండులో అన్నదానం నిర్వహించారు. ఆ తరువాత పాకాలలోని ఆర్టీసీ బస్టాండు వద్దనున్న బీఆర్ అంబేద్కర్, వైఎస్ రాజశేఖర్‌రెడ్డిల విగ్రహాలకు పూలమాల వేసిన చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఆ తరువాత చెవిరెడ్డి జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేశారు. చెవిరెడ్డి జన్మదిన వేడుకలకు హాజరైన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. చంద్రగిరిలో జరిగిన జన్మదిన వేడుకల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎంపీపీ కుసుమకుమారి, మాజీ నరసింగాపురం సింగల్ విండో బ్యాంక్ చైర్మన్ చంద్రమౌళి రెడ్డి, రామిరెడ్డిపల్లి సర్పంచ్ కొట్టాల చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీటీసీలు మాధవరెడ్డి బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## జడ్పీ బాయ్స్ హైస్కూల్ శత దినోత్సవం వేడుకలకు సన్నద్ధం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం జెడ్పి బాయ్స్ హై స్కూల్ శత వార్షికోత్సవం వే డుకలు విజయవంతం చేయడానికి పూర్వ విద్యార్థులు సమావేశం



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తీగల వెంకటయ్య పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఆర్పీ బివిఎస్ జెడ్పి బాయ్స్ హైస్కూల్ ఇప్పటికీ వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ప్రస్తుతం 104 వసంవత్సరం జరుగుతున్న తరుణంలో ఈ శత దినోత్సవ వేడుకలు జరుపుకొనుటకు ఆదివారం పాఠశాల ప్రాంగణంలో పూర్వ విద్యార్థుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తీగల వెంకటయ్య, పురుషోత్తం, గోపాలకృష్ణ, రామచంద్రయ్య, రంగయ్య, చిట్టిబాబు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. 2026వ సంవత్సరంలో 100 సంవత్సరాలు వేడుకలు జరుపుకొనుటకు ప్రస్తుత తాత్కాలిక కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ ద్వారా తదుపరి కార్యక్రమాలు జరుగుతాయన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు తీగల వెంకటయ్య మాట్లాడుతూ నేను ఈ స్కూల్ విద్యార్థిని, ఇప్పుడు ఈ పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేయడం సంతోషంగా ఉందని, నా స్కూలుకు నా ఆధ్వర్యంలో మీఅందరి సహకారంతో శతదినోత్సవాలు వేడుకలు జరుపుకొనుటకు నిశ్చయించడం, గత 100 సంవత్సరాల అందుబాటులో ఉన్న పూర్వవిద్యార్థుల యొక్క సహకారంతో పైకార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## జిల్లా ఎస్సీ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా కీసరం పరంజ్యోతి

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా షెడ్యూల్ క్యాస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులుగా కీసరం పరంజ్యోతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం చిత్తూరులో షెడ్యూల్ క్యాస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో



భాగంగా చిత్తూరు జిల్లా సంఘం ఎన్నికలను రాష్ట్ర అధ్యక్షులు నాగిశెట్టి ధర్మయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడుగా డాక్టర్ కీసరం పరంజ్యోతి, గౌరవ అధ్యక్షులుగా నాగరాజు, స్టేట్ అడ్వైజరీ కమిటీ మెంబర్‌గా బాబు, ప్రధాన కార్యదర్శిగా చిట్టిబాబు, కోశాధికారిగా విజయ్, ఉపాధ్యక్షులుగా సుబ్రహ్మణ్యం, వేలాయుధం, సంయుక్త కార్యదర్శిగా పవన్ కుమార్, వెంకటేశులు, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ఆదాం, మాధవన్, వజ్రవేలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# తిరుమలలో వైభవంగా కార్తీక వనభోజనం



**తిరుమల, మేజర్‌న్యూస్:** పవిత్ర కార్తీకమాసం సందర్భంగా ఆదివారం తిరుమలలో కార్తీకవనభోజన మహోత్సవాన్ని తిరుమలలోని పార్వేట మండపంలో టిటిడి ఘనంగా నిర్వహించింది. దీనిని పురస్కరించు కొని శ్రీమలయప్ప స్వామివారిని బంగారుతిరుచ్చిపై వేంచేపు చేసి వాహన మండపానికి తీసుకువచ్చారు. ఉదయం 8.30 గంటలకు సమర్పణ అనంతరం మలయప్పస్వామి వారిని చిన్న గజవాహనంపై వాహన మండపం నుండి పార్వేట మండపానికి ఊరేగింపుగా తీసుకువచ్చారు. అదే విధంగా అందంగా అలంకరించి మరో పల్లకిపై ఉభయనాంచారులను రంగనాయక మండపం నుండి పార్వేట మండపానికి ఊరేగింపుగా తీసుకు వచ్చారు. అనంతరం ఉదయం 11 నుండి 12 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్ప స్వామి వారికి స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహించారు.

**చారిత్రక ప్రాశస్త్యం...** కాగా ఈ వనభోజన మహోత్సవాన్ని తాళ్ళపాక అన్నమాచార్యులవారి పెద్ద కుమారుడైన పెద తిరుమలాచార్యులవారు 16వ శతాబ్దంలో నిర్వహించినట్లు చారిత్రక ఆధారాలు ఉన్నాయి. అయితే ఏకారణాల వల్లనో ఈ కార్తీక వన భోజనోత్సవం ఆగిపోయింది. సుమారు 500 ఏళ్ళుగా





ఆగిన ఈ ఉత్సవాన్ని టిటిడి 2010వ సంవత్స౯ంలో పునరుద్ధరించింది. అయితే 2020 నుండి కార్తీక మాసంలో వర్షాల కారణంగా పార్వేట మండపంలో కార్తీక వన భోజనాలు జరుగలేదు. ఐదేళ్ల తర్వాత పార్వేట మండపంలో వన భోజన మహోత్సవం నిర్వహించడంతో వేలాదిగా భక్తులు ఉత్సాహంగా పాల్గొని భగవంతుని సమక్షంలో సహపంక్తి భోజనం చేశారు. టిటిడి హిందూ ధర్మప్రచారపరిషత్ మరియు అన్నమాచార్యప్రాజెక్టుల తరపున వివిధ భక్తి సంగీత కార్యక్రమాలు, హరికథలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఉన్నతాధికారులు, భక్తులు పాల్గొన్నారు.

## రేపు తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

రేపు తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగుతుంది నవంబరు 17 నుండి 25వ తేదీ వరకు జరుగనున్న తిరుచానూరు శ్రీ పద్మావతీ అమ్మవారి వార్షిక కార్తీక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని రేపు ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఘనంగా నిర్వహించనున్నారు. ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి సహస్రనామార్చాన, శుద్ధి నిర్వహించనున్నారు. ఆనంతరం ఉదయం 6.30 నుండి 9 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరగనుంది. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అని వస్తువులను నీటితో శుద్ధి చేసిన అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర జలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేస్తారు. అనంతరం భక్తులను ఉదయం 9.30 గంటల నుండి సర్వదర్శనానికి అనుమతిస్తారు. బ్రహ్మోత్సవాల కారణంగా 17 నుంచి 25వ తేదీ వరకు అన్ని ఆర్జిత సేవలను టీటీడీ రద్దు చేసింది.

## కపిలేశ్వరాలయంలో శాస్త్రోక్తంగా లక్షబిల్వార్చన







## భక్తులకు కనువిందు చేసిన పులంగి సేవ

**అట్టహాసంగా నంది వాహనంపై వూరేగిన ఆనందవల్లి, అగస్త్యేశ్వర స్వామి**

**రావణాసుర వాహనంపై కొలువైన శివపార్వతులు**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** మండలంలోని తొండవాడ సమీపంలోని పవిత్ర స్వర్ణముఖినది ఒడ్డున వెలసి ఉన్న రుద్రపాదముక్కోటి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం ఆనందవల్లి సమేత అగస్త్యేశ్వర స్వాముల వారిని అధికార నందివాహనంపై ఉంచి ఆలయం చుట్టూ ఊరేగించారు. అనంతరం వైభవోపేతంగా పులంగి సేవ నిర్వహించారు. వివిధ ప్రదేశాల నుంచి నానావిధ పరిమళ ,రంగురంగుల పుష్పాలను తీసుకుని వచ్చారు. అర్చకులు సుబ్రమణ్యస్వామి, హేమంత్‌స్వామి ప్రసాద్ స్వాములు వేదమంత్రాలతో స్వామి అమ్మవార్లను పుష్పాభిషేకం తోముంచెత్తారు. ధూప దీప నైవేద్యాలుసమర్పించి ప్రత్యేక పూజలు చేపట్టారు. భక్తులకు పుష్పాలను ప్రసాదంగా అందించారు. మధ్యాహ్నం ఆలయ వంశపారంపల్లి ధర్మకర్త





మొగిలి రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో తొండవాడ గ్రామస్తులు యువత అన్న ప్రసాదాలు పంపిణీ చేశారు. రాత్రి ఆనందవల్లి సమేత అగస్టేశ్వర స్వాముల వారిని ప్రత్యేకంగా అలంకరించి నూతన వస్త్రాలను ధరింపజేసి, రావణాసుర వాహనం పైన ఆలయ ప్రదక్షణ చేపట్టారు. రావణాసుర వాహనం పైన ఊరేగే అమ్మవారు స్వామివార్లను దర్శనం చేసుకోవడానికి భక్తులు పలువురు ఆలయానికి చేరుకున్నారు. హరహర మహాదేవ శంభో శంకర నినాదాలతో ఆలయ ప్రాంతం మారుమోగింది. భక్తులకు అన్ని సౌకర్యాలు గ్రామస్తులు యువత ఆలయనిర్వహకులు ఏర్పాటు చేశారు.

**నేడు ఉదయం త్రిశూల స్నానం...** తొండవాడ సమీపంలోని స్వర్ణముఖినదీ తీరంలో వెలసిన ఆనందవల్లి అగస్త్యేశ్వర స్వామి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాల సోమవారం ఉదయం త్రిశూలస్నానం నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త రఘురాం రెడ్డి తెలిపారు. సాయంకాలం ఆలయ ఉత్సవాల పరిసమాప్తికి చిహ్నంగా ధ్వజావరోహణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

# కళా సంపదను భావితరాలకు అందించాలి

**అన్నమయ్య సంగీత, నృత్యోత్సవంలో వక్తలు పిలుపు**

**తిరుపతి, మేజర్‌న్యూస్:** భారతీయ సంస్కృతి, సాంప్రదాయాల ప్రతిభింభించే కళలను పరిరక్షించి ఆ కళా సంపదను భావితరాలకు అందించాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. గ్లోబల్ ఈవెంట్స్ సంస్థ ఆధ్వర్యంలో గత రెండు రోజులగా మహతి కళాక్షేత్రంలో చేపట్టిన అన్నమయ్య సంగీత, నృత్యోత్సవాలు ఆదివారం సాయంత్రం ఘనంగా ముగిశాయి. రెండు రోజుల పాటు జరిగిన ఈ సంగీత, నృత్యోత్సవాలలో రాష్ట్రం



నుంచే కాక తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు నుంచి సుమారు 300 మందికి పైగా పాల్గొని తమదైన శైలిలో శాస్త్రీయ సంగీతాలాపన, శాస్త్రీయ నృత్య ప్రదర్శనలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఇందులో భాగంగా ఆదివారం నిర్వహించిన ముగింపు సమావేశానికి టీటీడీ బోర్డు మాజీ సభ్యుడు పోకల అశోకుమార్, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం, సిటీ చాంబర్ ప్రతినిధి అయూబ్ ఖాన్, బుల్లెట్ రమణ పాల్గొని ప్రసంగించారు. సాంప్రదాయ కళలు కనుమరుగవుతున్న నేపథ్యంలో అన్నమయ్య సంగీత, నృత్యోత్సవాలతో కళాకారులు, కళలను గ్లోబల్ ఈవెంట్స్ అధినేత కదిరి వెంకటరమణరావు ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. ఇలాంటి కళా ప్రదర్శనలు మరింత విస్తృతం చేస్తూ శాస్త్రీయ సంగీత, నృత్య కళల విశిష్టతనుచాటాలన్నారు. అనంతరం కళాకారులను, నాట్యగురువులను జ్ఞాపికలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్లోబల్ ఈవెంట్స్ అధినేత వెంకటరమణరావు, ఇరముని శేఖర్, కళాకారులు, నాట్య గురువులు పాల్గొన్నారు.


## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

**పూతలపట్టు నియోజకవర్గం :**

1.పూతలపట్టు

**కుప్పం నియోజకవర్గం :**

1. రామకుప్పం.

**పలమనేరు నియోజకవర్గం :**

1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116

# బిజెపిలో మండల అధ్యక్ష పదవిపై ఆధిపత్య పోరు

## పాత,కొత్త నేతల మధ్య పోటీ..? మండల అధ్యక్ష పదవి ఆశిస్తున్న పలువురు నేతలు



దువ్వూరు శరత్ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో భాజపా జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ ను కలిసిన నాయకులు



పనబాక కోటేశ్వరరావు ఆధ్వర్యంలో భాజపా జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ ను కలిసిన భాస్కర్

**చిట్టమూరు మేజర్ న్యూస్** భారతీయ జనతా పార్టీ చిట్టమూరు మండల అధ్యక్ష పదవిపై ఆధిపత్యపోరు నెలకొంది.త్వరలోనే పార్టీ మండల కొత్త అధ్యక్షుడు నియామకం జరగనున్న నేపథ్యంలో పలువురు అధ్యక్ష పదవికి పోటీ పడుతున్నట్లు తెలిసింది. భాజపాకు చెందిన నాయకులు రెండు గ్రూపులుగా జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ ను సన్మానించి,సత్కరించడం ప్రస్తుతం మండలంలో చర్చనీయాంశమైంది.ప్రధానంగా కొంతకాలం క్రితం కొత్తగా పార్టీలో చేరిన వారు,ఎప్పటి నుంచో పార్టీలో ఉన్న వారి మధ్య పోటీ నెలకొనడంతో చర్చలు ఊపందుకున్నాయి.పార్టీ సిద్ధాంతాలు, విధానాలపై పూర్తి అంకితభావంతో ఉన్న పాత నాయకులకు పదవి దక్కాలంటూ ఓ వర్గం నాయకులు ప్రయత్నిస్తున్నారు. అయితే పార్టీలో కొత్తవారు చేరడం ముఖ్యమని కొత్త,పాత తేడాలు లేకుండా బిజెపిని బలోపేతం చేయడంలో అడ్డంకిగా మారకూడదని కొందరు వాదనగా ఉంటోంది. పార్టీలో చేరి నెల కాక ముందే కొత్త వారు పదవి కోసం పావులు కదుపుతుండడం పదవుల కోసమే పార్టీలో చేరినట్లు ఉందని అదే పార్టీలో కొందరు విమర్శిస్తున్నారు. పార్టీ కొత్తగా ఎదిగి బలపడాలంటే కొత్త శక్తి కొత్తనీరు జతకావాల్సిందే కాబట్టి పదవులు ఉండాల్సిందేనని మరో వర్గం పట్టుబడుతున్నట్లు తెలుస్తోంది.సందర్భం వచ్చినప్పుడు కుంభస్థలాన్ని కొట్టే దమ్మున్నోడు కావాలి కానీ,గల్లీలో ఉన్నవారు కాదని అన్యాయాలు,అక్రమాలపై ప్రతిపక్షంలోనూ నిగ్గదీసి నిలదీయగలిగే వాడే ఫైటర్ అవుతాడని,దశాబ్దాలుగా పార్టీలో అంకితభావంతో, క్రియాశీలక పనితీరుతో పార్టీ ప్రతిష్టను పెంచి నడిపించిన వారికి ప్రాధాన్యత ఇవ్వాలంటున్నారు.కొత్త,పాత తేడా లేకుండా సమన్వయంతో ముందుకు తీసుకువెళ్లే నాయకత్వం ఉన్నవారికి అధిష్టానం పరిశీలించి అవకాశం ఇవ్వాలన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.ఇక్కడ పార్టీకి ప్రాభవం లేని రోజుల నుండే కండువా కప్పుకున్న రోజు నుంచి సుమారు మూడు దశాబ్దాలుగా పార్టీయే ప్రాణంగా,పార్టీ అభివృద్ధే ధ్యేయంగా నిర్మాణాత్మక పనితీరుతో సేవలు అందించి,క్షేత్రస్థాయిలో మంచి సంబంధాలతో గ్రామ,మండల స్థాయి కమిటీలతో పార్టీ రాజకీయ నిర్ణయాత్మక శక్తిగా ఎదుగుతున్న తరుణంలో అధ్యక్ష పదవికి ఆధిపత్య పోరు నెలకొనడం పార్టీలో అంతర్గత పోరుకు అవకాశం ఇచ్చినట్లేనన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సైద్ధాంతికంగా, రాజకీయంగా చురుకైన అభ్యర్థికి అవకాశం ఇస్తే పార్టీ అభివృద్ధి చెందే అవకాశం ఉంది.ఈనెల చివరి నాటికి భాజపా మండల కొత్త సారథిపై క్లారిటీ వచ్చే అవకాశాలు ఉన్నాయి. అధిష్టానం ఆచితూచి అడుగేసి వ్యవహరిస్తుందో.. లేదో.. వేచి చూడాల్సి ఉంది.

### రాయలచెరువు ముంపు గ్రామాల పాఠశాలలను

# అన్ని విధాల ఆదుకుంటాం..డీఈవో





**కేవీబి పురం మేజర్ న్యూస్:** కేవీబీ పురం రాయల్ చెరువు నీటి ప్రవాహానికి బురదమయమైన పాఠశాల పక్కా భవనాలను ఆదివారం విద్యాశాఖ అధికారి సందర్శించారు కలతూరు ప్రవేశించి పాఠశాలలో కిచెన్ షెడ్ లకు సంబంధించిన మెటీరియల్స్ వంటగదులను వంట పాత్రలను గ్యాస్ స్టవ్ లను వంటపాత్రలను ఆయన సరుకులను బాత్రూమ్ లను పూర్తిస్థాయిలో పరిశీలించి ఎటువంటి నష్టం జరిగి ఉన్న విద్యార్థులకు ,,పాఠశాల పక్కా భవనాలకు రాష్ట్ర ప్రభుత్వంకు నివేదికలు పంపించి పాంశాల భవనాలకు కావచ్చు ముద్దులకు మెటీరియల్స్ కావచ్చు యధా స్థాయికి పక్కా భవనాలను అవసరమైతే అదనపు పక్కా భవనాలను కూడా మంజూ రు చేయిస్తామని ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని విధాల ఆదుకుంటామని ఇది ఒక విపత్ ప్రళయమని డీఈఓ పేర్కొన్నారు. పాఠశాల ల్లో విద్యార్థుల పట్ల రికార్డు కరాబ్ అయి నాయని మొత్తం తడిసి ముద్దయి పాఠశాల బీరువాలతో సహా కంప్యూటర్లు సహా టీవీలో సహా స్థాయిలో దెబ్బతిన్నాయని వాటి స్థానంలో విద్యార్థుల రికార్డులను అన్నింటిని ఏర్పాటు చేస్తామని డిఓ ఆయన పేర్కొన్నారు . అక్కడ అన్ని విధాలా మీకు సహాయ సహ కారం అందించేందుకు మేము ముందుంటామని రెండు మూడు రోజుల్లోనే మల్ల యధా స్థాయికి పాఠశాల భవనాలను పాఠశాల సౌకర్యాలను కల్పిస్తామని ప్రతి పాఠశాలకు కొత్తగా స్టవ్లు గ్యాస్ సిలిండర్లు కావలసిన వంట పదార్థాల పాత్రలు మెటీరియల్స్ అన్నీ కూడా అందించేందుకు చర్యలు చేపడతామ న్నారు. ప్రభుత్వం ద్వారా అన్ని విధాల అందించేందుకు విధంగా చర్యలు చేపడతా మని హామీ ఇచ్చారు విద్యార్థులతో కలిసి చాలాసేపు ముచ్చటించారు. అనంత రం పాతపాలెం ఎస్ ఎల్ పురం గ్రామస్తులు చంద్రారెడ్డి పలువురు గ్రామస్తులు తో డీఈఓతో మాట్లాడుతూ నీటి ప్రవాహంలో కరాబైన పాఠశాలల్లోని భవనాలను పాఠశాల భవ నాలను విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని కోరగా వెంటనే పాఠశాలకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించేందుకు చర్యలు చేపడతామని డిఈఓ వారికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా డీఈఓ ఏపీ సి ఓ తో పాటు పతి తెలుగుదేశం పార్టీ రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు కే గోపీనాథ్ రెడ్డి మాజీ సర్పంచ్ గోవర్ధన్ కూటమి నాయకుడు గజేంద్ర రమేష్ సీఎమ్ఓ సురేష్ ఎఎంఒ శివశంకరయ్య ఏ ఎల్ ఎస్ కో చంద్రశేఖర్ నాయుడు సుధాకర్ సుధాకర్ వెంకట ముని ఎంఈఓ లక్ష్మీపతి సూపర్ ఉపాధ్యాయులు రమేష్ జిల్లా పంచాయతీ అధికారి సుశీల దేవి తాసిల్దార్ రోశయ్య ఎంపీడీవో మాలతి నారాయణ వనం నాగలాపురం పుత్తూరు తదితర మండలాల ఎంపీడీవోలు జిల్లా పంచాయతీ అధికారిని డిపిఓ సుశీల దేవి తాసిల్దార్ రోశయ్య కార్యదర్శులు వీఆర్వోలు పాల్గొన్నారు.

# సిజెఎఫ్ఎస్‌లు రద్దు చేశారు..

## హక్కులు కల్పించడం మరిచారు హక్కులు లేక సంక్షేమ పథకాలకు దూరం



**బాలాయపల్లి ,మేజర్ న్యూస్:** మండలంలోని భూమి లేని పేదలకు జీవనోపాది కోసం గతంలో ప్రభుత్వం సిజెఎఫ్ఎస్ భూములను పంపిణీ చేసింది. అయితే ఈ భూములలో పంటలు సాగు చేసుకోవడం తప్ప సిజెఎఫ్ఎస్ పట్టాలు ద్వారా ఎలాంటి రుణాలు పొందలేని పరిస్థితి. దీంతో కొందరు సాగు చేసుకునేందుకు డబ్బులు లేక సాగు భూములను బీడు భూములుగా వదిలేయగా మరికొందరు అప్పులు చేసి పంటలు సాగుచేసుకుంటున్నారు. భూములన్న పెట్టుబడులకు డబ్బులు లేక పంటలు సాగు కు రైతులు ఇబ్బందులు పడుతున్నారని గుర్తించిన గత ప్రభుత్వం సిజెఎఫ్ఎస్ లు రద్దు చేసి అసైన్డ్ మెంట్ పట్టాలు మంజూరు చేసేందుకు శ్రీకారం చుట్టింది. ఈ క్రమంలో మండలంలోని సిజెఎఫ్ఎస్ సొసైటీలను రద్దు చేసింది. అయితే రద్దు అయిన సిజెఎఫ్ఎస్ భూములు రికార్డులలో అడవి గా నమోదు అయి ఉండడంతో మండలంలోని అంబలపూడి, అరిగేపల్లి, చిలమనూరు, చుట్టి,గొల్లగుంట, జయంపు, నిడిగల్లు, పెరిమిడి, సుబ్రమణ్యం,ఊట్లపల్లి గ్రామాల లబ్దిదారులకు పట్టాలు మంజూరును నిలిపివేశారు. అదేసమయంలో ఎన్నికలు రావడంలో పట్టాలు మంజూరు ప్రక్రియ పూర్తిగా నిలిచి పోయింది. దీంతో ఎంతో కాలంగా సాగు చేసుకుంటున్న భూములకు హక్కులు కల్పిస్తారా లేదా అన్న సందేహం వారిని వెంటాడుతుంది. సాగుభూములకు హక్కులు లేక పోవడం వలన రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అంది స్తున్న అన్నధాత సుఖీభవ పథకం కు దూరమవుతున్నామని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు.

నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం అయినా అడవి గా ఉన్న భూములను మార్చి పట్టాలు మంజూరు చేసి హక్కులు కల్పించాలని ఆయా గ్రామాలలోని ప్రజలు కోరుతున్నారు.

# శ్రీ విద్యా స్వరూపానంద గిరి స్వాములు చేతుల మీదుగా పుస్తకావిష్కరణ



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్** శ్రీకాళహస్తి పట్టణం మురళి గురు స్వామి శ్రీ అయ్యప్ప స్వామి సేవా సమితి వ్యవస్థాపకులు జ్యోతిబాపూలే జాతీయ అవార్డు గ్రహీత రచించిన పుస్తకం వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ప్రముఖులచే పుస్తక ఆవిష్కరణ జరిగింది. శ్రీ అయ్యప్ప స్వామి దీక్ష నిత్య పూజ నియమావళి పుస్తక ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి దీక్ష సామాన్య దీక్షగా భావిస్తున్నారు పూర్వా కాలంలో అయ్యప్ప స్వామి దీక్ష గ్రహ మండల కాల దీక్ష అంటే 48 రోజులు కఠోర దీక్ష చేసి ఇరుముడి కట్టుకొని (పెద్ద పాదం)ఎరిమేలి మార్గంలో కాలినడకలు వెళ్లి ఎంతో పవిత్రమైన పుణ్య నది పంపానది లో స్నానం చేసి అష్టాదశ మెట్లు 18 మెట్లు ఎక్కి స్వామి వారిని దర్శనం చేసుకునే వారు. కార్తీకమాసంలో ఎంత విశిష్టంగా అయ్యప్ప దీక్షను చేస్తుంటారు. ఇప్పుడు ఉన్నటువంటి యువతకి ఎంతో ఈ పుస్తకం ఉపయోగపడుతుంది. పూజా విధానం స్వామి శరణు ఘోషలు స్వామివారి పూజా కార్యక్రమాలు అన్నీ కూడా ఈ పుస్తకంలో పొందుపరిచి ఉన్నాయి. ప్రతి ఒక్కరు నియమాలు పాటిస్తే నిత్యజీవితంలో ఉపయోగపడుతుంది అందరు అయ్యప్ప స్వామి కృపా కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక వేతలు అవధాని ఆముదాల మురళి ప్రవచకులు కన్యకా పరమేశ్వరి చైర్మన్ నడవాటి శరవణ నందం, దొర కుమార్, భక్తులు సంఘ సేవకులు పాల్గొన్నారు.

# ఉమ్మడి సర్వీసు రూల్స్ సమస్యను పరిష్కరించాలి

## యుటిఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశం డిమాండ్




యుటిఎఫ్ నాయకుల కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతున్న యుపిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమణ

**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్** రాష్ట్రంలో వివిధ రకాల పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు సర్వీస్ రూల్స్ లేకపోవడం వలన చాలా రకాల సమస్యలు ఉత్పన్న మవుతున్నాయని వెంటనే 73, 74 జీవోలు ప్రకారము ఉమ్మడి సర్వీసులు కల్పించాలని డిమాండ్ చేశారు. చిత్తూరు జిల్లా యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎం. సోమశేఖర నాయుడు అధ్యక్షతన ఆదివారం జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతూ సర్వీస్ రూల్స్ లేకపోవడం వలన డిఈఓ, డిప్యూటీ డిఈఓ వంటి క్రియా శీలకమైన పాఠశాలలో తనిఖీ చేయాల్సిన పోస్టులలో ఒక్క ఉపాధ్యాయుడు ప్రమోషన్ పొందకపోవడం శోచనీయం అని ,జీవో 243 రద్దు చేయడం వలన పాఠశాల విద్య నుండి కళాశాల విద్యను విడదీయడం వలన జూనియర్ లెక్చరర్ పోస్ట్ లలో ఉపాధ్యాయులకు ప్రమోషన్ కల్పించడం లేదని, నాన్ టీచింగ్ సిబ్బందికి జూనియర్ లెక్చరర్ గా ప్రమోషన్లు కల్పించడం అదే పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఆ అవకాశం కల్పించకపోవడం అసంబద్ధమని తెలియజేశారు. అదేవిధంగా పాఠశాల విద్యలో క్రియాశీలకంగా ఉన్న ఎంఈఓ 1 నియమకాల్లో సర్వీస్ రూల్స్ లేక 400 పైగా మండలాల్లో మండల విద్యాశాఖ అధికారులు లేకుండగానే విద్యా సంవత్సరం పూర్తయిపోతుంది వెంటనే ఉమ్మడి సర్వీసులు ఏర్పాటు చేసి విద్యా రంగ పటిష్టతకు తోడ్పడాలని డిమాండ్ చేశారు .

**టెట్ నుంచి ఉపాధ్యాయులను మినహాయించాలి**

2010 కి ముందు నియమించబడ్డ ఉపాధ్యాయులను ఐదు సంవత్సరాలకి మించి సర్వీసు ఉంటే టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ పాస్ కావాలనే సుప్రీంకోర్టు ఉత్తర్వుల నుండి ఉపాధ్యాయులను మినహాయించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, డీఎస్సీ రాసి ఉద్యోగం పొందిన ఉపాధ్యాయులకు నేడు టెట్ పాస్ కావాలని నిబంధనను తొలగించే విధంగా చర్యలు చేపట్టాలని కేంద్ర రాష్ట్ర మానవరుల శాఖలను కోరుతున్నామని, దేశంలో చాలా రాష్ట్రాలు, ఎస్ టి ఎఫ్ ఐ లాంటి ఉపా ధ్యాయ సంఘాలు సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్లు దాఖ లు చేశాయని కేంద్ర ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని విద్యాహక్కు చట్టానికి సవరణలు చేసి టెట్ నుంచి ఉపాధ్యాయులను మినహాయించే విధంగా చట్టం చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్ష ప్రధాన కార్య దర్శులు ఎం. సోమశేఖర్ నాయుడు, ఎన్. మనిగండన్ మాట్లాడుతూ మెగా డీఎస్సీ తరువాత ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఖాళీగా ఉన్న 1043 ఉపాధ్యాయ పోస్టులను పదోన్నతులు మరియు డీఎస్సీ ద్వారా వెంటనే ఏర్పాటు చేయాలని అంతవరకు విద్యా వాలంటీర్ల ద్వారా విద్యార్థులకు న్యాయం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లోజిల్లా సహాధ్యక్షులు కె.రెడ్డప్ప నాయుడు, ఎస్ రెహనా బేగం, రాష్ట్ర కౌన్సిలర్ ఎస్పీ బాషా, జిల్లా కార్యదర్శులు ఏ కృష్ణమూర్తి కె సరిత, ఎం పార్థసారథి, పంటపల్లి సురేష్, కే గణేష్ కుమార్, ఆడిట్ కన్వీనర్ పి సి బాబు, సభ్యులు కే వంశీకృష్ణ,వి. సాధన కుమార్, రవీంద్రబాబు,కె. మోహన్ రెడ్డి,సి వెంకటేశులు, అన్ని మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

# కార్పెంటర్స్ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాం

## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భారతి

**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్:** అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్పెంటర్స్ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భారతి తెలిపారు. విశ్వకర్మ కార్పెంటర్స్ అసోసియేషన్ సమావేశం నగరం లోని స్థానిక టిటిడి కళ్యాణ మండపంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భారతి పాల్గొని కార్పెంటర్స్ కి గుర్తింపు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్పెంటర్స్ సమస్యల పరిష్కారం కోసం కృషిచేసేనున్నట్లు తెలిపారు ఇతర సమస్యలపై సానుకూలంగా స్పందించారు. ప్రభుత్వం అసంఘటితరంగా కార్మికులకు అందిస్తున్న సంక్షేమ ఫలాలను అందించేందుకు తన వంతు సహకారం అందిస్తామని తెలిపారు. టూ టౌన్ సీఐ నెట్టికంటయ్య మాట్లాడుతూ ఆ సంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్పెంటర్స్ తమ వృత్తి నైపుణ్యంతో పనిచేస్తున్నారని తెలిపారు వారి సమస్యలపై పోలీసు వ్యవస్థ అండగా ఉంటూ సహకరిస్తుందన్నారు. ఈ సమావేశంలో విశ్వకర్మ కార్పెంటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గురునాథం, కార్యదర్శి జయకుమార్, ఉపాధ్యక్షులు ఎం సంజీవి, కే ఆనంద్ లతోపాటు పలువురు కార్పెంటర్స్ పాల్గొన్నారు.



విశ్వకర్మ కార్పెంటర్స్ అసోసియేషన్ సభ్యులకు గుర్తింపు కార్డులు అందజేస్తున్న జిల్లా న్యాయ సేవ సాధికార సంస్థ కార్యదర్శి భారతి, టూ టౌన్ సిఐ నెట్టికంటయ్య.

## ఘనంగా సీకే లావణ్య జన్మదిన వేడుకలు



**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్.** మాజీ శాశన సభ్యులు తెదేపా నాయకులు సీకే బాబు సతీమణి డా.సీ కే.లావణ్య బాబు జన్మదిన వేడుకలు ఆదివారం కట్టమంచిలోని వారి స్వగృహం నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా పలువురు నగర ప్రముఖులు, సీకే.బాబు అనుచరులు, అభిమానులు సీకే.లావణ్య బాబు కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్న మాజీ శాశన సభ్యులు తెదేపా నాయకులు సీకే బాబు, సికేఎన్ ఛానల్ కెమెరామెన్ సురేష్

# హేమలతను ఉపముఖ్యమంత్రి కాన్వాయ్ ఢీ కొట్టలేదు..డిఎస్పీ

**పలమనేరు,మేజర్న్యూస్:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, కె. పవన్ కళ్యాణ్ ఉదయం 11:00 గంటలకు పలమనేరు మండలంలోని ముసలమడుగు గ్రామంలో నిర్వహించిన కుంకీ ఏనుగుల కార్యక్రమాన్ని ప్రారంభించారు. తిరుగు ప్రయాణంలో, సుమారు మధ్యాహ్నం 1:30 గంటల సమయంలో, హెలిపాడ్ వైపు ప్రయాణిస్తుండగా, పలమనేరు మండలం పెంగరగుంట పంచాయతీ పరిధిలోని ఇందిరా కాలనీ గ్రామానికి చెందిన శ్రీమతి గుట్ట హేమలత (వయసు 31 సంవత్సరాలు), భర్త జగన్నాథ నాయుడు గారు, మరియు కొంతమంది మహిళలు, గ్రామస్తులు పవన్ కళ్యాణ్ గారిని చూడటానికి రోడ్డు పైకి వచ్చినారు. ఆ సమయంలో గ్రామస్తుల మధ్య తోపులాట జరిగి, శ్రీమతి హేమలత ప్రమాదవశాత్తూ కిందపడిపోయారు. అక్కడే విధులు నిర్వహిస్తున్న పోలీసులు, భద్రతా సిబ్బంది వెంటనే స్పందించి ఆమెను పైకి లేపి రోడ్డుపక్కన కూర్చోబెట్టారు. ఆమె ఎడమ కాలుకు నొప్పిగా ఉందని చెప్పడంతో, మొదట పోలీస్ వాహనంలో తరలించి, అనంతరం 108 అంబులెన్స్ ద్వారా పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి పంపించారు. అక్కడ వైద్యులు పరిశీలించి, ఎడమ కాలు మోకాలి కింద స్వల్ప గాయం ఉన్నట్లు తెలిపారు. అయితే, కొంతమంది మీడియా ఛానల్స్ పవన్ కళ్యాణ్ గారి కాన్వాయ్ వాహనం ఆమె కాలి మీదుగా వెళ్లిందని తప్పుడు వార్తలు ప్రచారం చేయడం పూర్తిగా అవాస్తవం మరియు నిరాధారం. ఏ కాన్వాయ్ వాహనం ఆమెను ఢీ కొట్టలేదు, ఆమె కాలిపై ఎక్కలేదు. పవన్ కళ్యాణ్ గారిని చూడటానికి వచ్చిన గ్రామస్తుల తోపులాటలో ఆమె పడిపోవడం వల్లే గాయం జరిగింది. ఆ గాయం కూడా స్వల్పమైనది మాత్రమే, మరే ఇతర గాయాలు లేవు.

**తప్పుడు ప్రచారాలు చేస్తే చర్యలు తప్పవు**

ఈ ఘటనపై ఎటువంటి తప్పుడు ప్రచారం లేదా తప్పుదారి పట్టించే సమాచారాన్ని వ్యాప్తి చేసినట్లయితే, సంబంధితులపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి.

**దేగల ప్రభాకర్..డిఎస్పీ పలమనేరు**

## రెండు ఇళ్లలో రూ.30 వేలు నగదు, 15 గ్రాముల బంగారు చోరీ.



**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:** రొంపిచెర్ల మండలంలోని బొమ్మయ్యగారి పల్లి గ్రామపంచాయతీ ఫజులు పేటలో రెండు ఇళ్లలో శనివారం రాత్రి చోరీ జరిగింది. బాధితుల కథనం మేరకు వివరాలు....రొంపిచెర్ల మండలం, బొమ్మయ్య గారి పల్లి గ్రామపంచాయతీ, ఫజులు పేటకు చెందిన ధనంజయ ఇంటిలో 14 గ్రాముల బంగారు, రూ.20 వేల నగదు దొంగలు అపహరించారు. అలాగే దీప ఇంటిలో 10 వేలు డబ్బు, 1 గ్రాము బంగారు అపహరించారు. వీరి ఇళ్లకు బీగాలు వేసి ఉండడానికి గమనించిన దొంగలు రాత్రి సమయంలో బీగాలు తొలగించి దొంగతనానికి పాల్పడ్డారు. ఉదయాన్నే వెళ్ళి వారు ఇళ్ల వద్ద చూడగా అప్పటికే బీగాలు పగులగొట్టి ఉండడానికి గమనించారు. బంగారు, నగదు పోవడంతో బాధితులు లబోదిబోమన్నారు. అలాగే అదే గ్రామానికి చెందిన వసంత ఇంటికి దొంగలు తాళాలు పగుల గొట్టడానికి ప్రయత్నించారు. అయితే ఇరుగు పొరుగు వారు లేచి ఎవరు అక్కడ అనగానే వారు పరుగులు పెట్టి వెళ్లిపోయారన్నారు. దీంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్, సిబ్బంది సంఘటన స్థలాన్ని సందర్శించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు.

### హెూరా హెూరీగా సౌత్ జోన్ లెవెల్

# వాలీబాల్ టోర్నమెంట్

**రొంపిచెర్ల-మేజర్ న్యూస్:** రొంపిచెర్ల మండలంలో రొంపిచెర్ల బాలుర ఉన్నత పాఠశాలలో జరుగుతున్న సౌత్ జోన్ లెవెల్ వాలీబాల్ టోర్నమెంట్ హెూరా హెూరీగా సాగుతున్నాయి. నిర్వాహకులు వై.షబ్బీర్, టి. రౌనఖ్, ఎస్. ఆజమ్ లు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాల నుంచి 36 జట్లు వచ్చి పోటీలలో పాల్గొనడం జరిగిందన్నారు. క్వార్టర్ ఫైనల్ కు 8 జట్లు వచ్చాయన్నారు. తమిళనాడు, నెల్లూరు, హైదరాబాదు, ఎస్ఆర్ఎం యూనివర్సిటీ, నంద్యాల, కాకినాడ, వేలూరు సూర్య టీం, తమిళనాడు నవీన్ టీం లు క్వార్టర్ ఫైనల్లో తలబడుతున్నాయన్నారు. గెలుపొందిన జట్లకు బహుమతులుగా మొదటి బహుమతి రూ.50 వేలు, రెండవ బహుమతి రూ.30 వేలు, మూడవ బహుమతి రూ.20 వేలు, నాలుగవ బహుమతిగా రూ.10 వేలు ఇవ్వడం జరుగుతుందన్నారు. పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులకు, జట్టు సభ్యులకు భోజన వసతితో పాటు, విశ్రాంతి వసతి కూడా కల్పించడం జరిగిందన్నారు. ఈ పోటీలకు రాష్ట్ర నలుమూలల నుంచి క్రీడాకారులు, అభిమానులు పెద్ద ఎత్తున విచ్చేశారు.



## శివాలయాల్లో అభిషేకం



**కార్వేటినగరం (మేజర్‌న్యూస్):** కార్వేటినగరం మేజర్ పంచాయతీ నగరం చెరువు వద్ద వెలిసిన శిష్ట సౌందర్య వల్లి సమేత సదాశివేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం స్వామివారికి అభిషేకం ప్రత్యేక పూజా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని దాతలు భారతి రమేష్ రెడ్డి (గోపిక శ్రీ సిమెంట్ బ్రిక్స్) వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మోహన్ రాజు, ఉపాధ్యక్షులు కృష్ణస్వామి రాజు, కార్యదర్శి రాజేంద్రరెడ్డి, ఉప కోశాధికారి ప్రసాద్ యాదవ్,సుబ్బరాయల్ యాదవ్, పార్ధు, మునుస్వామి, రమేష్ రెడ్డి, నీలకంఠం, పురుషోత్తం రాజు, బాబు రాజు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పూజారులు రవిచంద్రన్, సుమన్ పాల్గొన్నారు.

## దేవేంద్ర నిశ్చితార్థంలో దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం ప్రముఖ ఆడిటర్ గరికపాటి దేవేంద్ర



నిశ్చితార్థం వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జయ ప్రకాష్,గరికపాటి రమేష్, రాజశేఖర్, శ్రీవారి సురేష్, శెట్టిపల్లి సురేష్ బాబు పాల్గొన్నారు.

## మహిళ కాలిపై దూసుకెళ్లిన పవన్ కళ్యాణ్ కారు అనేది వాస్తవం కాదు : కలెక్టర్

**పలమనేరు, మేజర్‌న్యూస్:** ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పలమనేరు మండలం ముసలిమడుగు పర్యటనలో అపశృతి.. మహిళ కాలిపై దూసుకెళ్లిన పవన్ కళ్యాణ్ కారు అని వివిధ ప్రసార మాధ్యమాలలో వస్తున్న ప్రతికూల వార్తలు అవాస్తవమని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. ఉప ముఖ్యమంత్రి ఆదివారం పలమనేరు మండలంలో ముసలిమడుగు పర్యటన సందర్భంగా జరిగిన ప్రమాదంపై వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవమన్నారు. కాన్వాయ్ వెళ్లే దారిలో జనాల తాకిడికి తోపులాటలో హేమలత అనే మహిళ స్పృహతప్పి కిందపడిపోగా తొక్కిసలాటలో ఎడమకాలికి గాయమైంది. క్షతగాత్రురాలిని వెంటనే పలమనేరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఆర్థోపెడిషియన్ పర్యవేక్షణలో అన్ని పరీక్షలు నిర్వహించామన్నారు. ఎడమ కాలికి చిన్నపాటి గాయమైంది. ఆరోగ్యం నిలకడగా ఉందన్నారు. క్షతగాత్రురాలికి మెరుగైన వైద్య చికిత్స అందించడంలో జిల్లా యంత్రాంగం పూర్తిగా సహాయ సహకారం అందిస్తోందన్నారు.

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోటి సంతకాల సేకరణ



**బంగారుపాలెం, మేజర్‌న్యూస్:** బంగారుపాళ్యం మండలంకి చెందిన ముంగరమడుగు గ్రామపంచాయతీలో ఆదివారం నిర్వహించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, రాష్ట్రంలో ఏర్పాటు చేసిన 17 కాలేజీలను, కూటమి ప్రభుత్వం ప్రైవేట్ పరం చేయడం పట్ల, వైయస్ఆర్సీపీ పార్టీ పిపిపి విధానాన్ని వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ, రచ్చబండ గ్రామ కమిటీ మరియు ఈనెల 12వ తేదీ పూతలపట్టులో నిర్వహించే భారీ ర్యాలీ పోస్టర్ ను పూతలపట్టు సమన్వయకర్త డాక్టర్ సునీల్ కుమార్ ఆవిష్కరించారు.. ముంగరమడుగు మాజీ సర్పంచ్ నాగారాజా అధ్వర్యంలో పూతలపట్టు నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ సునీల్ కుమార్ రాజ్ కుమార్, హరీష్, మూర్తి, గుణశేఖర్ యువతను టి డి పి పార్టీ నుండి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.. ముంగరమడుగు గ్రామ యువత, కూటమి ప్రభుత్వం పై పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ యువతకు ఇస్తామన్న నిరుద్యోగ భృతి 3వేల రూపాయలు ఇవ్వకపోగా, సూపర్ సిక్స్ హామీలను సక్రమంగా అమలు చేయకపోవడం పట్ల నిరుత్సాహపడి వైయస్సార్సీపి పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సునీల్ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటికీ ఉచిత హామీలు చెప్పి ఇవ్వకపోవడం పట్ల ప్రజలు ఆగ్రహంతో ఉన్నట్లు, కూటమి ప్రభుత్వాన్ని ఇప్పటికే ప్రజలు వ్యతిరేకిస్తున్నట్లు రాష్ట్ర ప్రజలు ఈ కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక కార్యక్రమాలని అన్నీ కూడా గమనిస్తున్నారని పూతలపట్టు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సునీల్ కుమార్ పేర్కొన్నారు. 12వ తేదిన తలపెట్టిన భారీ ర్యాలీ పూతలపట్టు అంబేద్కర్ విగ్రహం నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు జరుగుతుంది. కావున ఈ భారీ ర్యాలీ కి గ్రామస్థాయి నుండి పెద్ద ఎత్తున విద్యార్థులు, యువకులు, మహిళలు, యువత, అభిమానులు కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, హాజరుకావాలని డాక్టర్ సునీల్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ పలమనేరు ఎమ్మెల్యే లలితా థామస్, రాష్ట్ర పాలఏకిరి కమిటీ అధ్యక్షులు, మరియు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, ఎం.బి.కుమార్ రాజా, మండల వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి, సింగల్ విండో మాజీ అధ్యక్షులు దత్తాత్రేయ రెడ్డి, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు తిమ్మోజిపల్లి ప్రకాష్ రెడ్డి, జిల్లా వైయస్సార్ పార్టీ నాయకుడు లలితా థామస్, రాష్ట్ర సోషల్ మీడియా సంయుక్త కార్యదర్శి కిషోర్ కుమార్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజు, మండల యువత అధ్యక్షులు గజేంద్ర, మండల సోషల్ మీడియా అధ్యక్షులు శైలేష్ బాబు, మండల నాయకులు కొత్తపల్లి మహేంద్ర, భాష్యంలోకేష్ నాయుడు, కిరణ్, ఖాదర్ బాషా, చిన్న, ముంగర మడుగు చంద్ర, రవి, సోము, కార్తీక్, గ్రామస్తులు, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు, వివిధ విభాగాల్లో గల ప్రజాప్రతినిధులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

## శ్రీకాళహస్తి జంగమ సంక్షేమసంఘం కార్తీక సమారాధన వనభోజనం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** భరద్వాజ తీర్థం లోబావిలో శ్రీకాళహస్తి జంగమ సంక్షేమ సంఘం ఆధ్వర్యలో కార్తీక సమారాధన, వన భోజనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు హాజరయ్యారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ, బిజెపి. రాష్ట కార్యదర్శి కోలా ఆనంద్ , దేవస్థాన చైర్మెన్ కొట్టే సాయిప్రసాద్, ధర్మ కర్తల మండలి సభ్యులు కోలా విశాలాక్షి, జంగమ కులపెద్దలు రవీంద్రబాబు పాల్గొన్నారు. ప్రముఖులందరికీ పూర్ణకుంభతో ఆహ్వానించారు. త్రిమూర్తి స్వరూపమైన ఉసిరి చెట్టు ఆరాధన శ్రీ స్వామి అమ్మ వర్ల పూజ జరిగింది. వన భోజనం కార్యక్రమం జరిగింది. ప్రముఖులు మాట్లాడుతూ శ్రీకాళహస్తిలో జంగమ కులస్తులు సంక్షేమం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. తదుపరి వనభోజనంలో ప్రముఖులు స్వయంగా వనభోజనం వడ్డన చేసి జంగమ కులస్తులను ఆనందింపచేశారు. ఈ కార్యక్రమంలో జంగమ కమిటీ సభ్యులు, జంగమకులస్తులు పాల్గొన్నారు.





## బీజేపీలో పెద్దఎత్తున యువత చేరిక

**తిరుపతి, మేజర్‌న్యూస్:** బిజెపి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ సమక్షంలో తిరుపతి యాదవ్ కాలనీ, ఆర్సీ రోడ్డు, దాసరి మఠం ,ప్రాంతాల నుంచి బిడ్డల చైతన్య యాదవ్, విష్ణు నాయకత్వంలో సుమారు 100 మంది జిల్లా పార్టీ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపే క్రమంలో తిరుపతి నగరంలో నిర్వహిస్తున్న కార్యక్రమాల పట్ల ఆకర్షితులై అనేకమంది భారతీయ జనతా పార్టీలో చేరుతున్నారని బిజెపిలో యువతకు తగిన ప్రాధాన్యత లభిస్తుందని గొప్ప నాయకులుగా తీర్చిదిద్దేందుకు బిజెపి మంచి వేదిక అవుతుందని సామంచి శ్రీనివాస్ అన్నారు. బిజెపిలో చేరిన చైతన్య యాదవ్, విష్ణు లు మాట్లాడుతూ బీసీలకు బిజెపిలో పెద్ద వేస్తారని దేశ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తున్న నరేంద్ర మోడీ అంటే ఇష్టమని అందుకే బిజెపిలో చేరి, బూత్‌స్థాయిలో పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ నరేష్, బీడీ బాలాజీ,ఓబీసీ నాయకులు ఈశ్వర్ యాదవ్, దీపక్ యాదవ్, రెడ్డి బాబు, మల్ల కుప్పం శేఖర్, జీవన్ రాయల్, మండల అధ్యక్షులు దస్తగిరి రెడ్డి, పాల్గొన్నారు. పార్టీలో చేరిన యువకులు అంతకుముందు పళని థియేటర్ దగ్గర నుంచి ద్విచక్ర వాహనాలతో ర్యాలీగా బిజెపి కార్యాలయానికి చేరుకున్నారు.

